




జగనన్న ఇళ్లు.. పేక మేడలు

- పిచ్చుకగూళ్ల కంటే దారుణంగా నిర్మాణం
- భూమి లోపల అడుగు లోతులోనే పిల్లర్లు
- 11 అడుగులకు 3 అడుగుల గుంతలతో సరి
- అధికారులను నమ్మి నిర్మాణ పనులు అప్పగిస్తే
- పనులపై ప్రశ్నించిన లబ్ధిదారులకు బెదిరింపులు
- ఆ ఇళ్లలో నివాసంపై వణికిపోతున్న లబ్ధిదారులు



లబ్ధిదారుల ఫిర్యాదుతో అధికారులు తవ్వించగా అడుగున్నర లోతులో బయట పడిన పిల్లర్



సిరిపురంలో బేస్‌మెంట్ దశలో ఉన్న ఇల్లు

తెనాలి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పేదల కోసం కాలనీ కాదు.. ఏకంగా ఊళ్లనే నిర్మిస్తున్నామని సీఎం జగన్ గొప్పలు చెబుతుంటే ఇక్కడ మాత్రం సొంత పార్టీ నేతల అనుచరులే కాంట్రాక్టర్ల అవతారమెత్తి ఇళ్లు కాదు కదా కనీసం పేక మేడలంతా గట్టిదనం కూడా లేకుండా చేస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలు లబ్ధిదారుల వెన్నులో వణుకుపుట్టిస్తున్నాయి. గృహ ప్రవేశాలు చేశాక ఎప్పుడూ కూలిపోతాయో తెలియనట్లు ప్రాణాలు గుప్పెట పెట్టుకుని తలదాచుకోవాల్సిన దుస్థితిపై ఆందోళన చెందుతున్నారు. తెనాలిలో వైసీపీ నేత అనుచరులు నేలపాడు, గోలిడొంక, సిరిపురం లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. సత్తెనపల్లి, గుంటూరుకు చెందిన కాంట్రాక్టర్లు ఇద్దరు 500 చొప్పున ఇళ్లు నిర్మించేందుకు హౌసింగ్, మున్సిపల్ అధికారులతో ఒప్పందం చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 1.50 లక్షలతో నిర్మించే ఏ ఇల్లు అయిన ఖచ్చితంగా 9 బోర్లు పోసి, బేస్‌మట్టం వరకు పిల్లర్లు పోయాల్సిందే. ఇందుకు 11 అడుగుల లోతులో బోర్లు కోసి అడుగున ఒక అడుగు వరకు కాంక్రీటు పోసి ఆ పైన 12 ఎంఎం చువ్వలు నాలుగింటిని 8 ఎంఎం చువ్వల రింగులతో కట్టి లోపలి నుంచి పై వరకు పది అడుగుల మేర పిల్లర్లు పోయాలి. ఆపైన మరో మూడు అడుగులు బేస్‌మెంట్ వరకు పిల్లర్లు పోయాలి. బేస్‌మెంట్ నుంచి పిల్లర్లతో పనిలేకుండా గోడలు నిర్మించి దానిపైన శ్లాబ్ పోయాలి. కానీ రాష్ట్రంలో కొత్త తరహాలో ఇళ్ల నిర్మాణానికి తెనాలిలో కాంట్రాక్టర్లు తెరతీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా 9 పిల్లర్లకు రూ.50 వేలు, 5 పిల్లర్లు చాలనుకుంటే రూ.35 వేలు మెప్మా ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇప్పించి మరీ తీసుకున్నారు. ఈ మొత్తాన్ని కాంట్రాక్టర్లు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. అయితే వారు పేక మేడలను తలపించేలా పనులు చేపట్టడం చర్చనీయాంశమైంది. సిరిపురంలో ఓ కాంట్రాక్టర్ 500 ఇళ్లు నిర్మించాల్సి ఉంటే తాజాగా 20 ఇళ్లకు బేస్‌మెంట్లు వరకు పనులు పూర్తి చేశారు. ఓ ఇంటి లబ్ధిదారుడు పనులు చూసుకునేందుకు వెళ్లి పిల్లర్ చువ్వలపై చేయి వేస్తే అవి కిందకు ఒరిగిపోయాయి. అదేమని కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తే బెదిరించారు. దీనిపై అధికారులకు మొరపెట్టుకుంటే ఎక్స్‌కవేటర్‌తో పిల్లర్లు తవ్వించి చూస్తే విస్తుపోయిన పరిస్థితి. 11 అడుగుల లోతులో ఉండాల్సిన పిల్లర్లు కేవలం అడుగున్నర లోతులో అదీ కూడా 8 ఎంఎం రింగులు లేకుండా వట్టి చువ్వలు మాత్రమే పెట్టి కేవలం 5 అడుగుల ముక్కలతోనే కింద పిల్లర్లు పోశామనిపించారు. దీనిపై బేస్‌మెంట్ పూర్తి చేసి ఇంటిని నిర్మిస్తే ఏమయ్యేది అంటూ లబ్ధిదారులు లబోదిబో మన్నారు. దీంతో అధికారులు 20 ఇళ్ల పునాదులను తవ్వించి ధ్వంసం చేశారు. ఇదే తరహాలో నేలపాడు, గోలిడొంకలో కొన్ని ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని లబ్ధిదారుల ఆవేదన. ఒక్కో కాంట్రాక్టరుకు అడ్వాన్స్ కింద రూ.10 లక్షలు నుంచి 50 లక్షల వరకు హౌసింగ్, మున్సిపల్ అధికారులే పెట్టుబడి పెట్టి ఉన్నారు. కొందరు కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు కొద్దిగొప్పో బాగున్నాయనిపిస్తోంటే ఓ ముగ్గురు మాత్రం దారుణంగా పనులు చేస్తున్నారని సమాచారం. హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్, ఏఈ పర్యవేక్షణలో పనులు జరగాలి. కానీ ఏ స్థాయిలోనూ అధికారులు పట్టించుకోకపోతుండటంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. హౌసింగ్ శాఖలో అందరికీ తెలిసే ఇలా పనులు జరుగుతున్నాయని, మామూళ్ల వ్యవహారం కారణంగానే కాంట్రాక్టర్లు బరి తెగించి నిర్మాణాలు చేపడుతున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వివరణ కోరేందుకు ప్రయత్నిస్తే హౌసింగ్ శాఖ ఈఈ అందుబాటులో లేరు.

ఆసరా.. అంతేనా?

- బటన్ నొక్కి రెండువారాలైనా ఊసేలేదు
- ఎన్నికల నేపథ్యంలో లబ్ధిదారుల్లో ఆందోళన
- రుణమాఫీ కోసం 7 లక్షల మంది ఎదురుచూపు
- ఈ నెల 15 తర్వాత అంటుండటంతో లబ్ధిదారుల్లో గుబులు

బటన్లు నొక్కుతున్నా.. లంచాలు, వివక్షకు తావులేకుండా అర్హులకు సంక్షేమ నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకే వేస్తున్నా.. అని ప్రతీ వేదికపై నుంచి ముఖ్యమంత్రి జగన్ ప్రకటిస్తుంటారు. అయితే ఆయన బటన్లు నొక్కడం వరకే పరిమితమవుతున్నారు. ఆ బటన్లు నొక్కినా లబ్ధిదారులకు ఆయా పథకాల నగదు అందుతుందా లేదా అని చూడటంలేదు. లబ్ధిదారులు ఏమో ముఖ్యమంత్రి బటన్ నొక్కాడు ఇక తమ ఖాతాల్లో నగదు పడుతుందని ఎదురు చూసిచూసీ అలసిపోతున్నారు. బటన్లు నొక్కినా పనైపోయిందని ముఖ్యమంత్రి చేతులు దులుపు కుంటున్నారు. ఈ కోవలోకే ఆసరా పథకం చేరింది. నాలుగో విడత ఆసరా పథకం బటన్ నొక్కి ఇప్పటికి రెండు వారాలు అవుతున్నా ఇప్పటివరకూ లబ్దిదారుల ఖాతాల్లో డ్వాక్రా రుణమాఫీ డబ్బులు జమ కాలేదు. మరో రెండు, మూడు వారాల్లో ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందన్న వాతావరణం నెలకొన్న నేపథ్యంలో లబ్ధిదారులు తీవ్ర ఆందోళ నకు గురవుతున్నారు. ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా తాపీగా ఉండటంపై లబ్ధిదారులు మండి పడుతున్నారు. పేరుకు నాలుగో విడత ఆసరా పథకం బటన్ నొక్కినా, రుణమాఫీ మాత్రం అమలుకు నోచుకోలేదు.

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాల అమలుకోసం బటన్లు నొక్కుతున్నా అని చెబుతున్న ముఖ్యమంత్రి అవి పనిచేస్తున్నాయా? లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతున్నాయా? అనే విషయాన్ని మాత్రం చెప్పడంలేదు.. ఆ డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడకపోవడంతో వారిలో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. వాయిదాల పర్వంతో దాటవేత ధోరణి సంక్షేమ పథకాలను నీరుగార్చడంలో తలమునకలైన రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకాన్ని కూడా పలు రకాలుగా నీరుగార్చేందుకు ప్రయత్నిస్తోంది. అమ్మఒడి, చేయూత, పింఛను పథకాల మాదిరిగా ఆంక్షల పేరుతో లబ్ధిదారుల్లో కోత పెట్టేందుకు వీలు లేకపోవడంతో వాయిదాల పద్ధతిలో పథకాన్ని నీరుగార్చేందుకు పూనుకుంది. ఫలితంగా ఎప్పుడో 2023 నాటికే పూర్తిస్థాయిలో అవ్వాల్సిన రుణమాఫీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే వరకూ వాయిదా పడింది.

15నెలలు ఆలస్యంగా ప్రారంభం..

2019 ఏప్రిల్ 11 లోపు డ్వాక్రా మహిళలకు ఉన్న రుణాలన్నింటినీ మాఫీ చేస్తానని జగన్ 2019 ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అప్పటికే రుణాలు చెల్లించి ఉంటే వారు చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని ప్రకటించారు. ఎన్నికల్లో గెలిచిన 15 నెలల వరకూ ప్రభుత్వం ఈ హామీ అమలుకు పూనుకోలేదు. 2019 మే చివర్లో అధికార పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి 2020 సెప్టెంబరు వరకూ పథకం ఊసే ఎత్తలేదు. 2020 సెప్టెంబరు 11న వైఎస్సార్ ఆసరా పేరుతో ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని ప్రారంభించి, ఉమ్మడి జిల్లాలో 74,640 గ్రూపులకు 74,169 గ్రూపులకు చెందిన 6.97 లక్షల మందిని అర్హులుగా గుర్తించింది. వారికి రూ.2,480 కోట్ల మేర రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. వాటితోపాటు బాపట్ల జిల్లాలో కలిసిన చీరాల డివిజన్లో మరో లక్ష మందికి మరో రూ.350 కోట్ల మేర రుణమాఫీ చేయాల్సి ఉంది. మొత్తంగా మూడు జిల్లాల్లో నాలుగు విడతల్లో దాదాపు 8 లక్షల మందికి దాదాపు 2,800 కోట్ల రూపాయల రుణ మాఫీ చేయాలి. తొలివిడత జిల్లాలోని 7 లక్షల మందికి ఈ పథకం ద్వారా రూ.698 కోట్లు పంపిణీ చేశారు. తొలిసారి 15 నెలలు ఆలస్యంగా 'ఆసరా'ను ప్రారంభించిన ప్రభుత్వం రెండో విడత ఒక నెల ఆలస్యంగా 2021 అక్టోబరు 7న ప్రారంభించింది. లబ్ధిదారులకు రూ.696 కోట్లు పంపిణీ చేశారు. మూడో విడత రుణమాఫీని ఆరు నెలల ఆలస్యంగా ప్రారంభించారు. 2022 అక్టోబరు నుంచి అదిగో ఇదిగో అంటూ 2023 మార్చి చివరి వరకూ నెట్టుకొచ్చి మూడో విడత పథకాన్ని ప్రారంభించారు. అప్పుడు మరో 699 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి బటన్ నొక్కినా లబ్ధిదారులకు నెల రోజుల వరకూ నగదు అందలేదు. ఏప్రిల్ చివర, మే తొలినాళ్ల వరకూ వారు ఎదురు చూడాల్సి వచ్చింది. తాజాగా నాలుగో విడత రుణమాఫీదీ అదే పరిస్థితి. ముఖ్యమంత్రి జనవరి 23న బటన్ నొక్కి పథకాన్ని ప్రారంభించినా లబ్ధిదారులకు మాత్రం రుణమాఫీ దక్కలేదు.

నాలుగో విడత ఇలా..

జిల్లా	సంఘాలు	లబ్ధిదారులు	జమ కావాల్సిన మొత్తం
గుంటూరు	29,322	2,86,000	రూ.246 కోట్లు
పల్నాడు	25,168	2,47,833	రూ.190 కోట్లు
బాపట్ల	30,604	3,00,000	రూ.263 కోట్లు

ఎన్నికల ప్రచారం..

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ(డీఆర్‌డీఏ). పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) శాఖల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో ఆసరా పథకం కింద నాలుగో విడత రు ణమాఫీ జరగాలి. కాగా ఆసరా పథకాన్ని ప్రభుత్వం ఎన్నికల ప్రచారానికి వాడుకోవాలని చూస్తోందన్న విమర్శలున్నాయి.ఆ విమర్శలకు బలం చేకూర్చేలా గ్రామగ్రామాన 'ఆసరా' వారోత్సవాల పేరుతో సమావేశాలు పెట్టి చెక్కులు అందజే స్తామని అధికారులు చెబుతున్నారు. లబ్ధిదారులను పిలిపించుకుని ఆర్భాటంగా సభలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరై తమ ప్రభుత్వ గొప్పలు చెప్పుకుంటూ ఊక దంపుడు ఉపన్యాసాలతో ఆసరా సమావేశాలను ముగిస్తున్నారు. అయితే రోజులు గడుస్తున్నా ఆసరా నగదు జమ కావడంలేదు. దీంతో ఇదంతా వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగమని లబ్ధిదారులు భావిస్తున్నారు. మరో వైపు ఎన్నికల కోడ్ తరుముకు వస్తోంది. అలాంటి సమయంలో ఇలా నగదు జమ చేయకుండా జాప్యం చేస్తుండ డంపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మిర్చి ధరపై ఉత్కంఠ

- వచ్చే వారం మార్కెట్‌పై అందరి దృష్టి
- కొంచెం పెరిగితే బావుంటుందని రైతుల ఆశ
- తేజ రకం తప్ప మిగిలిన వాటి ధర అంతంతే
- వచ్చిందే ధర అన్నట్లుగా దూరప్రాంతాల రైతులు



గుంటూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): రాబోయే వారం మిర్చి మార్కెట్ ఎలా ఉండబోతుందోనన్న ఉత్కంఠ అటు రైతులు, ఇటు వ్యాపారవర్గాల్లో నెలకొన్నది. సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కొంచెం అటు, ఇటుగా మిర్చి ధరలు కొనసాగుతున్నాయి. దీంతో రైతులు అంత సంతోషంగా లేరు. ఒక్క తేజ వెరైటీ మిర్చి రకానికి మాత్రమే క్వింటాల్ రూ.20 వేల నుంచి రూ.22 వేల వరకు ధర లభ్యమౌతున్నది. మిగతా రకాలన్నింటికి రూ.14 వేల నుంచి రూ.17 వేల మధ్యనే ధర వస్తున్నది. సీజన్ మొదట్లో ఉన్న ధరతో పోల్చితే ఇప్పుడు క్వింటాల్‌కు రూ.5 వేల వరకు వ్యత్యాసం కనిపిస్తున్నది. వారం క్రితం మరింత పడి పోయిన ధర ఈ వారంలో కాస్త నిలబడింది. ఈ నేపథ్యంలో వచ్చే వారం ధర పడి పోకుండా ఉంటే రాబోయే రోజుల్లో పెరగడమే తప్ప తగ్గదన్న భావన ప్రతీ ఒక్కరు వ్యక్తపరుస్తున్నారు. గత నవంబరులోనే మిర్చి సీజన్ గుంటూరు వ్యవసాయ మార్కెట్‌లో ప్రారంభమైంది. మొదట్లో రాయలసీమ జిల్లాల నుంచి ఎక్కువగా పంట వచ్చింది. ఇప్పుడు ప్రకాశం, గుంటూరు, పల్నా డు జిల్లాల నుంచి రైతులు సరుకు తీసుకొస్తున్నారు. గత డిసెంబరులో వచ్చిన తుపాను వల్ల ఇంకొల్లు మొదలు ప్రత్తి పాడు మండలం వరకు మిర్చి పంట పూర్తిగా దెబ్బతిన్నది. దాంతో ఆయా ప్రాంతాల నుంచి సరుకు రావడం లేదు. ప్రస్తుతం రోజుకు సగటున లక్షా 10 వేలకు పైగా మిర్చి టిక్కీలను రైతులు తీసుకొస్తున్నారు. నాన్ ఏసీ వెరైటీలైన 334, నెంబరు. 5, 274, 341, 4884, సూపర్ 10లకు క్వింటాల్ ధర రూ.16 వేల మధ్యనే లభిస్తున్నది. తేజకి మాత్రమే రూ.20 వేల పైగా లభిస్తున్నది. బ్యాడిగి, దేవనూ రు డీలక్స్ రకాలకు రూ.18 వేల వరకు కొనుగోలుదారులు ధర పెడుతున్నారు. కాగా దూర ప్రాంతాల నుంచి సరుకు తీసుకొచ్చిన రైతులు వచ్చిందే దక్కుదల అన్నట్లుగా విక్రయిస్తు న్నారు. వెనక్కు తీసుకెళ్లి కోల్డ్‌స్టోరేజ్‌లో పెట్టినా ఛార్జీలు చెల్లించాలి. అలానే మార్కెట్ సీజన్ ముగిసి ఆగస్టు వస్తే తప్ప పెరగదు. ఈ నేపథ్యంలో తీసుకొన్న పంట రుణాలు చెల్లించడానికి తొలి కాపుని విక్రయిస్తున్నారు. ఈ వారంలో లభిస్తున్న ధర కాస్త ఫర్వాలేదని చెబుతున్నారు. ఈ దృష్ట్యా వచ్చే వారం అంతా ఇదే ధర కొనసాగితే సీజన్ ముగిసేవరకు ఇంతకుమించి తగ్గదన్న ఆశా భావంతో ఉన్నారు. ఇంకా కోల్డ్‌స్టోరేజ్‌లలో నిల్వ చేయడం ప్రారంభం కాలేదని, అది కూడా ప్రారంభమైతే ధర పెరుగుతుందే తప్ప తగ్గదన్న అభిప్రాయం వ్యక్తమౌతున్నది. ఈ దృష్ట్యా రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని మార్కెటింగ్ వర్గాలు చెబుతున్నాయి.

పట్టాల రిజిస్ట్రేషన్‌కు.. పడిగాపులు

- సర్వర్ డౌన్‌తో ప్రహసనంగా ప్రక్రియ
- పనులు మానుకుని అర్ధరాత్రి వరకు నిరీక్షణ
- ఇబ్బందులు పడుతున్న ఇళ్ల లబ్ధిదారులు

గుంటూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పేదలందరికీ ఇళ్ల పథకం కింద జగనన్న లేఅవుట్లలో పంపిణీ చేసిన నివేశన స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రహసనంగా మారింది. ఉదయం నుంచి రాత్రి వరకు సర్వర్ డౌన్‌లో ఉంటోంది. దీంతో లబ్ధిదారులు సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తున్నది. రాత్రి 7.30 గంటల తర్వాత సర్వర్ స్పందిస్తుండటంతో అప్పుడు మొదలు పెట్టి ఆ రోజు లక్ష్యంగా ఇచ్చిన వాటిని అర్ధరాత్రి 2 గంటల వరకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ఒక్కో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి ఏడు వేలిముద్రలు వేయాల్సివస్తుండటం కూడా ఇబ్బందికరంగా మారింది. దీంతో పనులు మానుకుని వస్తున్న లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ల పథకం కింద రెండేళ్ల క్రితమే జగనన్న కాలనీల లేఅవుట్లలో జిల్లా యంత్రాంగం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసింది. ఏడాది తిరగకుండానే పక్కా ఇల్లు కూడా కట్టించి ఇస్తామని చెప్పి చేతులెత్తేసింది. ఈ నేపథ్యంలో తీవ్ర అసంతృప్తిలో ఉన్న లబ్ధిదారులని ఏమార్చేందుకు ఎన్నికల ముందు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ అంటూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందు కోసం సబ్‌రిజిస్ట్రార్ అధికారాలను సచివాలయాల పరిపాలన కార్యదర్శులకు కేటాయించింది. ఎన్నికల కోడ్ వచ్చే లోపు ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పూర్తికావాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనిని చీఫ్ సెక్రెటరి కూడా మూడు, నాలుగు రోజులకు ఒకసారి సమీక్షిస్తున్నారు. కాగా జిల్లాలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 1,45,280 మంది లబ్ధిదారులను మ్యాపింగ్ చేయాల్సి ఉన్నది. వీరిలో ఇంకా ఏడు, ఎనిమిది వేలమందిని మ్యాపింగ్ చేయాల్సి ఉన్నట్లు



రిజిస్ట్రేషన్ కోసం పడిగాపులు కాస్తున్న దృశ్యం

సమాచారం. ఇదిలావుంటే ఒక్కో రిజిస్ట్రేషన్ పూర్తి కావాలంటే లబ్ధిదారుడు, వీఆర్‌వో మూడు చొప్పున వేలిముద్రలు వేయాలి. అలానే ఒక వేలిముద్రని అడ్మిన్ సెక్రెటరి వేయాల్సి ఉంటుంది. ఇన్ని వేలిముద్రలను అథెంటికేషన్ చేయడంలో సర్వర్ మొరాయిస్తున్నది. మరోవైపు వలంటీర్లు తమ క్లస్టర్ల పరిధిలో ఇళ్లకు వెళ్లి నివేశన స్థలాలు పొందిన వారికి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఎవరూ ఊళ్లు, పనులకు వెళ్లొద్దని చెబుతున్నారు. దాంతో పనులు మానుకుని వచ్చి అర్ధరాత్రి దాటే వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితి. కొందరికైతే అర్ధరాత్రి వరకు ఉంచి మళ్లీ తర్వాత రోజు రమ్మని పంపిస్తున్నారు.

బీఈడీ.. బరితెగింపు

- ఏఎన్‌యూలో ఇష్టారాజ్యం
- బీఈడీ విద్యార్థుల్లో ఆందోళన
- వసూళ్లే లక్ష్యంగా పరీక్షల నిర్వహణ
- కోర్సు ప్రారంభమైన 18 రోజులకే పరీక్షలు
- ఇంటర్న్‌షిప్ లేకుండానే ఫైనల్ పరీక్షలు
- ప్రయోగ పరీక్షల పేరిట దళారుల దందా
- స్పాట్, యాజమాన్య కోటా సీట్ల పేరిట వసూళ్లు



గుంటూరు(విద్య), ఫిబ్రవరి 9: సాధారణంగా ఏదైనా కోర్సుకు సంబంధించి అకడమిక్ క్యాలెండర్ ఉంటోంది. ఆ ప్రకారమే పరీక్షలు, తరగతులు, ఫీజులు తదితరాలు ఉంటాయి. కానీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(ఏఎన్‌యూ)లో బీఈడీ కోర్సు నిర్వహణలో ఇష్టారాజ్యంగా ఉంది. అక్రమాలతో వర్సిటీ అధికారులు బరితెగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అకడమిక్ క్యాలెండర్‌కు తరగతులకు, పరీక్షలకు సంబంధం లేకుండా వసూళ్లే లక్ష్యంగా కోర్సు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో అయోమయం, ఆందోళన నెలకొంది. ఏఎన్‌యూ పరిధిలో దాదాపు 175పైగా బీఈడీ కళాశాలలు ఉన్నాయి. అయితే ముందస్తుగా భారీ స్థాయిలో వసూళ్లకే పరీక్షలు అన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇంటర్న్‌షిప్ లేకుండానే ఫైనల్ ప్రయోగ పరీక్షల ఫీజు, హాల్‌టిక్కెట్లు లేకుండానే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా చేపట్టడంలో ఆంతర్యం ఏమిటో వర్సిటీ అధికారులకే తెలియాలని కళాశాలల అధ్యాపకులు ఆరోపణలు చేస్తున్నారు. బీఈడీ 2022-24 నాలుగో సెమిస్టర్ తరగతులు ఈ ఏడాది జనవరి 29 నుంచి ప్రారంభమయ్యాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం మార్చిలో ఇంటర్న్‌షిప్, ఏప్రిల్‌లో ఫైనల్ ప్రయోగ పరీక్షలు నిర్వహించాలి. అయితే కోర్సు ప్రారంభమైన 18 రోజులకే అంటే ఫిబ్రవరి 16 నుంచి ప్రయోగ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బీఈడీ 2022- 24 విద్యా సంవత్సరం ఫిబ్రవరి 28 2023న ప్రారంభిస్తే రెండేళ్ల కోర్సులో 11 నెలలకే ఫైనల్ పరీక్షల్ని ఏ ఇతర యూవ ర్సిటీల్లో లేనివిధంగా ఎలా నిర్వ హిస్తారో అధికారులకే తెలియాలన్న విమర్శలున్నాయి.

ఒకే రోజు.. రెండు పరీక్షలు

ఒకే రోజున టెట్... బీఈడీ ప్రయోగ పరీక్షల తేదీలు విడుదల కావడంతో విద్యార్థులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఏపీ టెట్ (2024) పరీక్షలు ఈ నెల 27 నుంచి మార్చి 9 వరకు జరగనున్నాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించే బీఈడీ (2022-24) ఫైనల్ ప్రయోగ పరీక్షలు కూడా ఈ నెల 26 నుంచి మార్చి 6 వరకు నిర్వహించనున్నారు. దీంతో అనేక మంది విద్యార్థులు ఒకే రోజు రెండు పరీక్షలకు హాజరుకావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

అధికారి పేరుతో వసూళ్లు..

వర్సిటీలో ఓ అధికారి అనుచరుడు, లెక్చరర్ అయిన ఓ వ్యక్తి బీఈడీ కోర్సులో అన్నీ తానై వ్యవహరిస్తున్నాడనే ఫిర్యాదులు న్నాయి. పరీక్షలు లేకుండా చూస్తానని అక్రమ వసూళ్లకు తెరలేపినట్లు ఆరోపణలున్నాయి. ప్రతి కళాశాల రూ.2.50 లక్షలు, తనిఖీ బృందాలకు రూ.30 వేలు చెల్లిస్తే విద్యార్థుల హాజరుతో సంబంధం లేకుండా, పరీక్షలు లేకుండా మార్కులు వేసి పంపుతానని లాబీయింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. 50 మంది విద్యార్థులు ఉంటే ఒకరేటు, 100 మంది అయితే మరో రేటు అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని అధ్యాపకుల నుంచే ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న బీఈడీ కౌన్సెలింగ్‌లో పూర్తి స్పాట్ సీట్లను, యాజమాన్య కోటా సీట్లను 20శాతం ఈడబ్ల్యూఎస్, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించేలా చూస్తానని, కొంతమంది మంత్రుల పేరుతో వసూళ్లకు దిగినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. 50 సీట్లు ఉంటే రూ.50 వేలు, 100 సీట్లు ఉంటే రూ.లక్ష చొప్పున దండుకుంటున్నట్లు సమాచారం.

4 లో..

నెట్ స్లో.. బోధన ఎలా?
- ప్రవీణ్ ప్రకాశ్‌కు స్పష్టం చేసిన ఉపాధ్యాయులు
- జిల్లాలోని పాఠశాలల తనిఖీ
- ఉపాధ్యాయులకు శిక్షణ లేమిపై కమిషనర్ ఆరా
- గడ్డిపాడు పాఠశాలలో అదనపు బెంచీలపై ఎంఈవోపై ఆగ్రహం

దేనికి సిద్ధం సీఎం జగన్‌రెడ్డి సారూ..?
- 1515వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

దేనికి సిద్ధం సీఎం జగన్‌రెడ్డి సారూ..?

● 1515వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్లూరు, ఫిబ్రవరి 9: సిద్ధం సిద్ధం అంటున్నావు సీఎం జగన్‌రెడ్డి.. దేనికి సిద్ధ పోలవరం పూర్తి చేయనందుకా.. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తున్నందుకా, మూడు రాజధానులని బంగారం లాంటి రాజధాని అమరావతిని నాశనం చేసినందుకా.. అని 33వేల ఎకరాలు అమరావతికిచ్చిన రైతులు ప్రశ్నించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1515వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు రైతు ధర్నా శిబిరాల నుంచి మాట్లాడుతూ, ఆశావర్కులు, అంగన్‌వాడీలు, రాష్ట్ర ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలోకి తొక్కాడన్నాడు. అందుకే వారు రోడ్ల మీదకు వచ్చారన్నారు. అమరావతి రైతులకు చేసిన అన్యాయం ప్రతి వ్యవస్థల్లో ఉన్న వారికి పాలకులు చేశారన్నారు. ఇప్పటికైనా దిగిపోయే ముందు అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించి, తట్ట మట్టి అయినా వేయాలని హితవు పలికారు. అమరావతి వెలుగు కార్యక్రమం కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

12న జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 9: జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శన ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు డీఈవో పి.శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు బాపట్ల జిల్లాలకు చెందిన 112 ప్రాజెక్టులను గుంటూరు పాత బస్టాండ్ కూడలి వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (ఉర్దూ) నందు ప్రదర్శిస్తారని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ఏ రవికుమార్ సెల్ నెంబర్ 9849627708ను సంప్రదించాలన్నారు.

నెట్ స్లో.. బోధన ఎలా?

● ప్రవీణ్ ప్రకాశ్‌కు స్పష్టం చేసిన ఉపాధ్యాయులు
● జిల్లాలోని పాఠశాలల తనిఖీ
● ఉపాధ్యాయులకు శిక్షణ లేమిపై కమిషనర్ ఆరా
● గడ్డిపాడు పాఠశాలలో అదనపు బెంచీలపై ఎంఈవోపై ఆగ్రహం

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 9: నెట్ స్పీడు లేకుంటా ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డుల ద్వారా బోధన సాధ్యం కావడం లేదని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ శుక్రవారం జిల్లాలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత పెదకాకాని జడ్పీస్కూల్‌ను శుక్రవారం సందర్శించారు. పెదకాకాని జడ్పీ స్కూల్ ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డులు వినియోగించకుండా బోధన చేయడాన్ని ఆయన పరిశీలించారు. నెట్ స్పీడులేని కారణంగా సాధారణ బోర్డులపైనే బోధన అందిస్తున్నామని ఉపాధ్యాయులు సమాధానం చెప్పారు. అనంతరం రూరల్ మండలంలోని గడ్డిపాడు పాఠశాలను సందర్శించారు. అక్కడ అవసరానికి మించి ఉన్న బెంచీలను పరిశీలించారు. వెంటనే అవసరమైన చోటకు తరలించాలని లేకుంటే ఎంఈవో జీతం నుంచి బెంచీల ఖర్చును రికవరీ చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరువాత ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. నాడు నేడు పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన మంచినీటి ఆర్వోప్లాంట్, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించారు. అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత, ఇంటర్ బోర్డు ఆర్ఐవో జీకే జుబేర్ తదితరులతో విడివిడిగా మాట్లాడారు. ప్రయోగ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, నాడు నేడు పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి, డీఈవో పి.శైలజ, సమగ్రశిక్ష పీవో విజయలక్ష్మి ఉన్నారు.


ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనిఖీలకు వచ్చిన ప్రవీణ్‌ప్రకాశ్ చిత్రంలో ఆర్ఐవో జుబేర్, ప్రిన్సిపాల్ సునీత తదితరులు


పెదకాకాని జడ్పీస్కూల్ వద్ద ప్రవీణ్‌ప్రకాశ్ కాన్వాయ్

మంత్రుల కాన్వాయ్ తలిపిస్తూ పర్యటన..

పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ పర్యటన మంత్రుల పర్యటనకు ధీటుగా సాగింది. ఆయన వెంట అధికార గణం కార్లు బారులు తీరడంతో మంత్రుల కాన్వాయ్‌ని తలపించింది. పెదకాకాని జడ్పీస్కూల్ వద్ద నుంచి కాన్వాయ్ ప్రయాణిస్తున్న వైనాన్ని కొంతమంది ఫొటోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

ఆర్థిక క్రమశిక్షణ లేని రాష్ట్ర బడ్జెట్

● కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 9: రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్‌గా ఉందని మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం ఎంత? దేని ద్వారా వస్తుంది? ఖర్చులు ఎంతన్నది? కనీసం స్పష్టత లేని విధంగా బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేలా బడ్జెట్ ఉందని తెలిపారు. ప్రభుత్వం చేసిన రూ.9 లక్షల కోట్ల అప్పు ఎవరి జేబుల్లోకి వెళ్ళిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో చూపించిన కేటాయింపులకు తగ్గట్టు ఖర్చులు లేకనే రైతులు పంటల సాగుకు దూర మవుతున్నారన్నారు. డిస్కమ్ బకాయిలు రూ.27,284 కోట్లుగా చెపుతున్న ప్రభుత్వం ఇప్పటికే విద్యుత్ చార్జీల వడ్డనలో ఎక్కడా రాజీ పడడం లేదన్నారు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. వైద్యం కోసం ఎంతో చేస్తున్నామని చెప్పుకొనే జగన్ ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం ఆరోగ్యశ్రీకి అంతంత మాత్రంగానే నిధులు కేటాయించారన్నారు. రూ.35లక్షల పొదుపు సంఘాలకు బడ్జెట్‌లో మొండి చేయి చూపారన్నారు. రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య పెంచాల్సింది పోయి తగ్గించారన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు కుదించటం ఏంటని? ప్రశ్నించారు. చేనేతలు తీవ్ర కష్టాల్లో ఉంటే ఈ బడ్జెట్‌లో వారికి కనీసం సంతృప్తి చెందే ప్రకటన చేయలేదన్నారు. సామాన్యుడికి ఏ మాత్రం ఉపయోగం లేని విధంగా వ్యవహరిస్తున్న జగన్ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

పీవీకి భారతరత్న ఇవ్వడం తెలుగుజాతికి గర్వకారణం

● గల్లా జయదేవ్

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణమని గుంటూరు పార్లమెంట్ సభ్యుడు గల్లా జయదేవ్ అన్నారు. పీవీకి భారతరత్న రావడంపై శుక్రవారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. పీవీ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజల క్షేమమే పీవీ జీవితంగా భావించారని, దేశంలో సంస్కరణలకు ఆద్యుడు ఆయనేనని కొనియాడారు. తెలుగుజాతి ఆణిముత్యం భారతరత్న పొందడం తెలుగు వారు అందరూ గర్వించదగిన విషయమన్నారు. పీవీ నరసింహారావుతో పాటు మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత ఉద్యమ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించటం పట్ల కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

పీవీకి భారతరత్న ఇవ్వటం గర్వకారణం


ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, ఫిబ్రవరి 9: తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వటం తెలుగు వారందరికి గర్వకారణమని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన పీవీకి ఆలస్యంగానైన తగు న్యాయం జరిగిందని ఆయన అన్నారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని రాజకీయాలకు అతీతంగా ప్రతి తెలుగువాడు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారని తెలిపారు. ఈనాటికి పీవీకి గుర్తింపు లభించటం తెలుగువారందరికి లభించినట్లుగా భావించాలని ఆయన పేర్కొన్నారు. భారత హరిత ఉద్యమ పితామహుడు ఎంఎస్ స్వామినాథులకు భారత రత్న పురస్కారం లభించటం హర్షదాయకమన్నారు. స్వామినాథన్ ఫౌండేషన్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఎంతో అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ నయాదందా

● ధూళిపాళ్ల నరేంద్రకుమార్

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దందాలకు తెరతీశారని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. అరండల్‌పేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయం కంటే తన సొంత ఆదాయమే లక్ష్యంగా మైనింగ్ అనుమతులు తనకు సంబంధించిన ప్రైవేట్ వ్యక్తులకు మైనింగ్ అప్పగించేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. ఇప్పటికే 6 జిల్లాల్లో తన బినామీలైనవారికి మైనింగ్ కట్టబెట్టారన్నారు. ప్రయోగాత్మకంగా చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి మనుషులకు కట్టబెట్టి, ఆ తరువాత కడప, అనంతపురం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లో బినామీలకు మైనింగ్ కట్టబెట్టారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏఎంఆర్ వాళ్లకు మైనింగ్ అనుమతి వచ్చింది. నెలకు రూ.10 కోట్లకు పాట పాడిన వారు వాళ్లంతట వాళ్ల బిల్లులు ముద్రించి రవాణా చేస్తున్నారు. తప్పుడు క్యూఆర్ కోడ్‌లు ముద్రించి మోసం చేస్తున్నారన్నారు. పాట పాడినప్పుడు చెల్లించిన సెస్ తప్ప ఆ తరువాత ఎవరూ చెల్లించలేదన్నారు. ఈ బిల్లులను పెట్టి ప్రభుత్వం నుంచి మినహాయింపులు, దొంగ బిల్లులు పెట్టి చెక్‌పోస్టుల ద్వారా అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ నెలకు రూ.10 కోట్లు దోచుకుంటున్నారన్నారు. ఇలా ప్రతి నెలా ఒక్కో జిల్లా నుంచి అనధికారికంగా రూ.10 కోట్లు చొప్పున 60, 70 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు వెళుతున్నాయన్నారు. మైనింగ్ ట్రాన్స్‌పోర్ట్ చేసేవాళ్ళ టీడీఎస్ వసూళ్లు చేసి వాటిని ఇన్‌కమ్ టాక్స్ శాఖకు ఇవ్వకుండా వాటిని తాడేపల్లికి తరలిస్తున్నారన్నారు. జిల్లాకు మినరల్ ఫండ్ ఒక్క రూపాయి కూడా రావడం లేదన్నారు. వైసీపీ దోపిడీలు, అక్రమ వసూళ్లపై విసుగెత్తిపోయిన ప్రజలు వైసీపీని రాష్ట్రం నుంచి పారదోలటానికి సిద్ధంగా ఉన్నారని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో దాసరి రాజామాస్టారు, కంచర్ల శివరామయ్య, షేక్ ఫిరోజ్, పులివర్తి వెంకటేశ్వరరావు (హజార్) తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ధూళిపాళ్ల నరేంద్రకుమార్, పక్కన రాజామాస్టార్

ఇజ్‌తిమా సభకు టీడీపీ సంపూర్ణ సహకారం

● మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పెదకాకాని, ఫిబ్రవరి 9: నంబూరు- కొప్పురావూరు గ్రామాల సరిహద్దులో ఈనెల 10, 11 తేదీల్లో జరిగే దీన్ ఇజ్‌తిమా సభ ఏర్పాట్లను పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పరిశీలించారు. శుక్రవారం ఆయన ఆ ప్రాంతాన్ని సందర్శించి ముస్లిం మతపెద్దలు, నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని జరిపించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలంతా తరలివచ్చి ఒకే చోట ప్రార్థన జరిపించడం ఆనందదాయకమన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున సభ నిర్వహణకు కావలసిన సహకారాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దేశం నాయకులు కూసం బ్రహ్మారెడ్డి, కుక్కల మల్లికార్జునరావు, తాళ్ల శ్రీనివాసరావు, వలివేటి మురళీకృష్ణ, ముస్లిం నాయకులు, సంఘ పెద్దలు, యువత పాల్గొన్నారు.


ఇజ్‌తిమ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

సర్వేలలో టీడీపీ, జనసేన విజయం స్పష్టం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 9: రాష్ట్రంలో రాబోతున్నది తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభంజనమేనని మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తాజా సర్వేలు అదే విషయం స్పష్టం చేస్తున్నాయని, జగన్ ఓటమిని ముందే ఖరారు చేస్తున్న మరో సంకేతం ఇది అన్నారు. ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్న విషయమే ఇండియా టుడే సర్వేలో మరోసారి తేటతెల్లమైందన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చిన ధరల మంటలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వైపు విధ్వంసం, మరో వైపు అరాచకం తప్పా పాలన తెలియని జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారని, అభివృద్ధిలో పాతాళానికి పడవేసి ధరల మంటల్లో దేశంలో నెంబరు స్థానంలో నిలిపారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. సంక్షేమం పేరిట బటన్ నొక్కుతున్నా అని డ్రామాలుడుతూ రూపాయి ఇచ్చి పది రూపాయలు కొట్టేస్తూ అన్ని వర్గాల ప్రజలను రోడ్ల పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఐదు సంవత్సరాల పాలన ఎలా ఉందో షాక్ కొడుతున్న కరెంటు బిల్లులు, మంట పుట్టిస్తున్న పెట్రోల్, డీజిల్ ధరలు, వాతలు తేలేలా చేస్తున్న వివిధ పన్నులు, రిజిస్ట్రేషన్ చార్జీలే నిదర్శనమని అన్నారు. భవిష్యత్ బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీ, జనసేనకు మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు.

పలువురు ఈవోలకు ఉద్యోగోన్నతి

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 9: దేవదాయ శాఖలో ఫస్ట్ గ్రేడ్ ఈవోలుగా పనిచేస్తున్న పలువురు అధికారులకు అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పదోన్నతి పొందిన అధికారులు నూతన పోస్టుల్లో చేరారు. బాపట్ల జిల్లా కొల్లూరు గ్రూప్ దేవాలయాల ఈవోగా పనిచేస్తున్న వి.అనుపమను గుంటూరు జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు. గుంటూరు శారదానికేతన్ ఈవోగా ఉన్న సైదమ్మ బాయిని అడిగొప్పుల నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఏసీగా బదిలీ చేశారు. నందివెలుగు గ్రూప్ దేవాలయాల ఈవో నల్లకాలువ శ్రీనివాస్‌రెడ్డిని కోటప్పకొండ ఏసీగా నియమించారు. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డిని అదే దేవస్థానం ఏసీగా నియమించారు.

చెక్కుల పంపిణీ కోసం రహదారి దిగ్బంధం


వైఎస్సార్ ఆసరా పంపిణీ కోసం తెనాలి - చెరుకుపల్లి ప్రధాన రహదారిపై వేసిన టెంట్‌లు

అమృతలూరు, ఫిబ్రవరి 9: అధికార పార్టీ నాయకులు, అధికారులు ఆసరా చెక్కుల పంపిణీ సభను తెనాలి-చెరుకుపల్లి ప్రధాన రహదారిపై ఏర్పాటుచేయడంతో వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ఇరుకురోడ్డు గుండా ట్రాఫిక్ మళ్లించారు. దీంతో కొన్ని గంటలపాటు ఆర్టీసీ బస్సుల రాకపోకలను నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ప్రధాన రహదారిపై టెంట్లు వేసి సభ నిర్వహించడం ఏమిటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే చెక్కుల కోసం వచ్చిన మహిళలకు భోజన తయారీ ఏర్పాట్లను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఆసరా చెక్కుల పంపిణీ..

మహిళల అభ్యున్నతి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యం అని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండల కేంద్రం అమృతలూరు వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత చెక్కులను డ్వాక్రా సంఘ గ్రూపులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అశోక్‌బాబు మాట్లాడుతూ మండలంలోని గ్రూపులకు రూ.35 కోట్లు నాలుగు విడతల్లో మాఫీ చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ రాపర్ల నరేంద్రకుమార్, సర్పంచ్ దేవరకొండ రాము, యలవర్తి సురేష్‌బాబు, భట్టుమోషే, జడ్పీటీసీ లావణ్య, ఎంపీడీవో స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో సెలూన్ షాపు నిర్వాహకుడి మృతి


శివనాగేశ్వరరావు ఫైల్‌ఫొటో

తెనాలి రూరల్, ఫిబ్రవరి 09: రోడ్డు ప్రమాదంలో సెలూన్ షాపు నిర్వాహకుడు మృతి చెందిన ఘనటపై కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మండలంలోని అంగలకుదురుకు చెందిన చింతలపూడి శివనాగేశ్వరరావు (33) తెనాలిలో సెలూన్ షాపు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి షాపు మూసివేసి తన ద్విచక్రవాహనంపై ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. తెనాలి - అంగలకుదురు మార్గ మధ్యలో నెంబరు ప్లేట్ లేని లారీ అతడి వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలతో ఘటనా స్థలంలోనే శివనాగేశ్వరరావు మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకరరావు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	130, 139,150
చికెన్ విత్ స్కిన్	248.00
చికెన్ స్కిన్ లెస్	258.00

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 1,07,077 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 1,23,756 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డులో 79,736 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	15000	17000
334	10000	21500	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు.5	11000	17000	తేజ	9000	22200
273	13500	16000	బ్యాడిగి	11000	20000
341	11500	22100	దేవనూరుడీలక్స్	13000	20000
4884	12000	16200	తెల్లకాయలు	5000	12000

ఉత్సవాలకు కొండవీడు ముస్తాబు

యడ్లపాడు, ఫిబ్రవరి9: ప్రపంచ పర్యాటక ప్రదేశంగా గుర్తింపు పొందిన కొండవీడు.. ఉత్సవాలకు సిద్ధమైంది. శని, ఆదివారాలు రెండు రోజుల పాటు జరగనున్న ఈ కొండ పండుగకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్న ఈ ఫెస్టివల్‌లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కొండవీడులో మకాం వేసి అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు. హెలికాప్టర్ రైట్ ట్రెయిల్ రన్‌ను శుక్రవారం కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరరావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజా నాయక్, ఆర్డీవో సరోజిని, యడ్లపాడు మండల రెవెన్యూ, మండల ప్రజా పరిషత్, విద్యుత్ శాఖలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.


హెలికాప్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శివ శంకర్



ఉద్యోగావకాశాలు

➡ WANTED DTP OPERATORS. SALARY: 18K - 25K. RAYAPATI OVERSEAS, 4/2 LAKSHMI PURAM, GUNTUR, WALK IN IMMEDIATELY. CONTACT : 95502 25610, +91 89787 77962.
AJG-184544

➡ గుంటూరు జిల్లాలో సాంబ్రాణి కడ్డీలు, స్క్రబ్బర్స్, మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి సెల్ : 89774 82018.
AJG-184496

➡ నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహ సహకారంతో మా V.M Pvt.Ltd INDIA లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును. మరియు టెలికాలర్లు వెంటనే కావలెను. సంప్ర. 8096577891.
AJG-184485

➡ సత్తెనపల్లిలోని ప్రముఖ బ్రిక్స్ కంపెనీలో వర్క్ చేయుటకు జంట్స్-2, లేడీస్-2, గుమాస్తాలు కావలెను. సీనియర్ కారు డ్రైవర్-1 కావలెను. రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ స్టాఫ్ (ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్) కావలెను. సంప్ర. 9618666655.
AJG-151930

➡ మంగళగిరిలోని జ్యూస్ షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్రదించండి సెల్ : 6304239599, 9000835436
AJG-184487

➡ మంగళగిరి హైవే నందు గల హోటల్ మరియు లాడ్జిలో రిసెప్షన్ నందు పనిచేయుటకు యువకులు కావలెను. భోజనం + వసతి సౌకర్యం కలదు. సంప్ర. 9966846756, 7801062777.
AJG-184100

రియల్ ఎస్టేట్

➡ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & పొలములు & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ అ/కొ. సంప్ర. 9848986831 మీ మన్నెం లతీష్ గౌడ్.
SJAA-369

➡ గుంటూరు జిల్లాలో భాజా, కంతేరు, నంబూరు, కొప్పురావూరు, కాకాని, వెనిగండ్ల గోరంట్ల, లామ్ పొలాలు, ప్లాట్లు అ/కొ. సంప్ర. 81254 95839, 98663 11553.
SJAA-374

➡ గుంటూరు నుండి విజయవాడ వెళ్ళే దారిలో నేషనల్ హైవేలో ఉన్నటువంటి శంకర్ కంటి హాస్పిటల్ ప్రక్కన CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. సంప్ర. 99591 27008.
AJG-184494

CHANGE OF NAME

➡ I, PRATHIVADA SRINIVASA RAO (Old Name) S/o Prathivada Koteswara Rao R/o F. No. 401, Sai Chaitanya Residency, Guntur, AP have changed my name as PRATHIVADA SREENIVASA RAO (New Name) S/o Koteswara Rao for all Purpose
AJH-002143

PLOT FOR SALE

➡ AP రాజధాని పూలింగ్‌కి 3km దూరంలో గుంటూరు - అమరావతి రోడ్ దగ్గరలో లాండ్ కన్వర్షన్, బ్యాంక్ లోన్, బోరు నీరు, గేట్, ఫెన్సింగ్, గజం 7000 to 8500/-, సంప్ర. 7730099126, 99594 19044.
AAA-8209

అద్దెకు

➡ గుంటూరు సిటీలోని బ్రాడీపేట 4వ లైన్, శంకర్ విలాస్ హోటల్ ఎదురు గల రఘుమెన్షన్ నందు 2nd ఫ్లోర్‌లో 1500 Sq.ft అద్దెకు కలదు. సంప్ర. 94405 77349.
AJG-184495

గోల్డ్ ఫైనాన్స్

➡ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్‌ను బట్టి రేటు. స్పాట్ క్యాష్ సెల్: 77801 13535
AJB-181877

బంగారం కొనబడును

➡ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-181876

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి



సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	99639 84109
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్



NIRMALA HIGH SCHOOL
First ever ICSE School in Palnadu Dist
WE ARE HIRING
Join Our Team
Competent Teachers for the Session 2024-25
PRE- PRIMARY
Graduates with NTT/ Montessori Training
PRIMARY
(PRT- English, Science, Maths, Social, Hindi, Computers) Graduates with B.Ed. and 3 plus years of experience
SECONDARY
(TGT- English, Maths, Science, Hindi, Social, Telugu, Computers) Graduates / Post Graduates with B.Ed. and 3 plus years of experience.
ART & CRAFT
Graduate in Fine Arts with 3 plus years of experience.
PET
Graduate with B.P.Ed/ M.P.Ed with 3 plus years of experience.
RECEPTIONIST
Graduate with Good English Communication Skills, Pleasing personality and computer literacy with work experience.
LIBRARIAN
Master in Library and Information Science with 3 plus years of experience
■ DANCE & MUSIC TEACHERS
■ GRAPHIC DESIGNER, DATA ENTRY OPERATOR & RECORD ASSISTANT
Attractive salaries are offered
APPLY NOW hr.nirmalavnk@gmail.com
More Info : 9063070362, 9494262815
Nirmala Nagar, Vinukonda, Palnadu (Dt), Andhra Pradesh | www.nhsvnk.com

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



బాబు హామీ పత్రాలు అందజేస్తున్న నసీర్, టీడీపీనేతలు

వైసీపీ అధర్మ పాలనపై లోకేశ్ 'శంఖారావం'

● టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధర్మ పాలనపై యువనేత నారా లోకేశ్ శంఖారావం పూరిస్తున్నారని టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక వసంతరాయపురంలో బాబుష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి వెళ్లి మరింత వివరించేందుకు లోకేశ్ శంఖారావం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలను మార్చే అద్భుతమైన పథకాలను ఇంటింటికి చేరవేసే కార్యక్రమం ద్వారా విస్తృతంగా ముందుకు సాగుతుమని తెలిపారు. సూపర్ సిక్స్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు నిరుద్యోగ యువతకు మహిళలకు ఆడబిడ్డలకు రైతులు మొదలైనవారు రాష్ట్రమంతటా లబ్ధి పొందుతారన్నారు. టీడీపీ శ్రేణులంతా ఒకే కుటుంబంగా చేతులుకలిపి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమం పఠాన్ బాజీ, సందిరెడ్డి గిరి, మహంకాళీ నరసింహారావు, కేసని ప్రసాద్, గోళ్ళప్రభాకర్, సుభాని, కోటగోపాల్, అందుగుల కుమార్, కార్పొరేటర్ భారతి, ఉప్పు శ్రీను, రవి, రమేష్, బాబు రావు, మధు, గుడిపల్లి వాణి, వజ్జా లక్ష్మి, మల్లిక, రెహమునిస తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు లేక రోడ్డున పడుతున్న యువత

● టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్



గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): జగన్‌రెడ్డి చేతగాని పాలన పుణ్యాన ఉన్నత చదువులు చదివి, సరైన ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడ్డారని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నగర కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం తీసుకొస్తానని మహిళలతో చెప్పిన జగన్‌రెడ్డి ఎన్నికల అనంతరం మద్యాన్ని రాష్ట్ర ప్రధాన ఆదాయ వనరుగా మార్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక కరెంటు బిల్లులు పెంచనన్న జగన్ ఎందుకు పెంచారో సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేసే టీడీపీ- జనసేన కూటమికి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో టీడీపీ సానుభూతి ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీని బంగాళాఖాతంలో కలపటం తథ్యమన్నారు.

చంద్రబాబు ప్రతి అడుగూ ప్రజలకోసమే..

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వేసే ప్రతి అడుగూ ప్రజల కోసమేనని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ నేత తాళ్ల వెంకటేశ్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విచ్ఛిన్న రాజకీయాలతో రాష్ట్రమంతటా అలముకున్న అంధకారాన్ని తొలగించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు పోరాడుతున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం, ప్రజల మెరుగైన జీవనం కోసం ఏంచేయడానికైనా, ఎంత వరకూ వెళ్లడానికైనా వెనుకాడని తత్వం చంద్రబాబు సొంతమన్నారు. రాబోయే టీడీపీ-జనసేన ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరుగుతుందన్నారు.



బెలున్లు ఎగురవేసి ఆదరణ మహోత్సవాలను ప్రారంభిస్తున్న పాస్టర్లు

ఘనంగా ప్రారంభమైన ఆదరణ మహోత్సవాలు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి9: స్థానిక నల్లపాడు రోడ్డు, మెట్టు మల్లారెడ్డి ప్రాగంణంలో ఆదరణ మినిస్ట్రీస్ 23వ సువార్త మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు సాగే మహోత్సవాలను మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రిబ్కా, పాస్టర్ బీ.జోసఫ్‌లు ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విశ్వాసులు ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం రిబ్కా మాట్లాడుతూ క్రీస్తుమార్గం అనుసరణీయమని, ఆయన సందేశాలను వివరించారు. క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ సీహెచ్ మనోరంజని మాట్లాడుతూ ఈ మహోత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది విశ్వాసులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో పాస్టర్ మల్లెల రాజు, ఆదరణ మినిస్ట్రీస్ సభ్యులు మేరి పుష్ప, విశ్వాసులు పాల్గొన్నారు.



జనంలోకి జనసేన కార్యక్రమంలో నేరెళ్ల సురేష్

చరిత్రహీనుడిగా మిగిలిన ఎమ్మెల్యే ముస్తఫా

● జనసేన నగర అధ్యక్షుడు నేరెళ్ల విమర్శలు

● 'జనంలోకి జనసేన' కార్యక్రమంలో భాగంగా నగరంలో ర్యాలీ

గుంటూరు, ఫిబ్రవరి 9: పదేళ్ల కాలంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధిని గాలికొదిలేసిన వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా చరిత్రహీనుడిగా మిగిలారని జనసేన అర్బన్ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల సురేష్ మండిపడ్డారు. శుక్రవారం 1వ డివిజన్ పరిధిలోని వాసవీ నగర్‌లో నిర్వహించిన 'జనంలోకి జనసేన' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాలుస్తూ జనసైనికులు భారీ ర్యాలీ నిర్వహించారు. నేరెళ్ల మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ముస్తఫా ఘోరంగా విఫలమైనట్లు ధ్వజమెత్తారు. తన వ్యక్తిగత వ్యాపారాలు, బంధువుల మాదక ద్రవ్యాల సరఫరాపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై లేదని ఎమ్మెల్యే తీరును తూర్పారా పట్టారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటమి తప్పదని గ్రహించిన ముస్తఫా తన కుమార్తెను పోటీలో నిలిపినట్లు విమర్శించారు. అనంతరం జనసేన, టీడీపీ ఉమ్మడి మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన డివిజన్ అధ్యక్షుడు పవన్, నాయకులు బిట్రగుంట మల్లిక, ఉప్పు రత్తయ్య, పాకనాటి రమాదేవి, సూరిశెట్టి ఉదయ్, కటకంశెట్టి విజయలక్ష్మీ, పులిగడ్డ గోపి తదితరులు పాల్గొన్నారు.



నాగమల్లేశ్వరరావుకు సంఘీబావం తెలియజేస్తున్న నసీర్, కేసన తదితరులు

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

● జాతీయ దోబీ మహా సంఘం అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు

● గుంటూరు చేరుకున్న మహా పాదయాత్ర.. పలువురు నేతల సంఘీబావం

గుంటూరు, ఫిబ్రవరి 9: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేలా అన్ని రాజకీయ పక్షాలు వచ్చే ఎన్నికల్లో తమ మేనిఫెస్టోలో ప్రకటించాలని నేషనల్ దోబీ మహా సంఘం అధ్యక్షుడు అన్నవరపు నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తో తిరుపతి నుంచి విజయవాడకు తలపెట్టిన పాదయాత్ర శుక్రవారం గుంటూరు చుట్టుగుంట సెంటరుకు చేరుకొంది. అక్కడినుంచి హిందూ కళాశాల కూడలికి చేరుకొంది. మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి ననివాళులర్పించిన నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో రజకులు ఎస్సీలుగా కొనసాగుతున్నారన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చటంతో పాటు రజకులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. ఈనెల 11న యాత్ర ముగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, టీడీపీ తూర్పు ఇన్‌చార్జి నసీర్, బీసీ సంఘ నేతలు కేసన శంకరరావు, కుమ్మర క్రాంతికుమార్, ఏపీసీసీ అధికార ప్రతినిధి రామకృష్ణ, ఉద్యోగ సంఘం నేత హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులను నిర్లక్ష్యం చేయొద్దు

● 19 సంవత్సరాల లోపు వారు మాత్రలు తప్పక మింగాలి

● జిల్లా వ్యాప్తంగా 4.72 లక్షల మందికి పంపిణీ

● కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి వెల్లడి



నులిపురుగుల మాత్రలు మింగిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 9 : నులిపురుగుల సమస్యను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని, ఆల్‌బెండజోల్ మాత్రలను 2 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు తప్పక మింగించాలని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 9 నుంచి 16వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా ఉచితంగా 4.72 లక్షల మందికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయు కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. నగరంలోని బ్రాడీపేట 2/14లోని శారదా నికేతన్ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలలోని విద్యార్థులకు కలెక్టర్ నులిపురుగుల నివారణ మాత్రలు దగ్గరుండి మింగించారు. ప్రతి ఏటా ఫిబ్రవరి, ఆగష్టు మాసాల్లో అల్బెండజోల్ మాత్రలు అందించి పిల్లల్లో రక్తహీనతను నిర్మూలించాలన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, జూనియర్ కళాశాలల్లో 19 సంవత్సరాల వయస్సు వున్న 4,72,534 మందికి వందశాతం అల్బెండజోల్ మాత్రలు మింగించాలని కోరారు. నులిపురుగులు చిన్న సమస్యగా కనిపిస్తుంది కాని చాలా ప్రమాదకరమని, చేతులుశుభ్రంగా వుంచుకోకపోవడంతో నులిపురుగుల సమస్యలు వస్తున్నాయన్నారు. ఏడాది నుండి రెండు సంవత్సరాల లోపు వయస్సు పిల్లలకు సగం మాత్రను నీటిలో కలిపి తాగించాలన్నారు. రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు వున్న వారికి పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత చప్పరించే విధంగా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా నులిపురుగుల నివారణకు చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమాన్ని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులందరూ సమన్వయంతో పని చేసి వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ, ఆర్బీఎస్‌కే కో-ఆర్డినేటర్ శ్రావణ బాబు, డాక్టర్ రత్నమన్మోహన్, శ్రీ శారదా నికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉషాకుమారి, కళాశాల ప్రిన్సిపాల్ కోటిరత్నం, కరెస్పాండెంట్ శ్రీనివాసరావు, ఎంఈవో జ్యోతి, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ రవీంద్ర రెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుంటూరు, ఫిబ్రవరి 9: విద్యుత్ లైన్‌ల మరమ్మతుల నిర్వహణలో భాగంగా రెండో శనివారం పురస్కరించుకొని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వేర్వేరు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుంటూరు టౌన్-1 ఆపరేషన్ ఈఈ టి శ్రీనివాసబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయానికి నగర ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

డీసీసీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా జబీవుల్లా

గుంటూరు, ఫిబ్రవరి 9: జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడుగా సయ్యద్ జబీవుల్లా నియమితులయ్యారు. ఈ మేరకు విజయవాడలోని ఏపీసీసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు షాలీ దాదాగాంధీ, నేషనల్ కో ఆర్డినేటర్ షేక్ రఫీక్ అహ్మద్, విజయ్‌రాజు చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా జబీవుల్లా మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ వెంటే ముస్లిం మైనార్టీలు ఉన్నారని పునరుద్ఘాటించారు. తన నియామకానికి సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి గారా ఉషారాణి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు

గుంటూరు(విద్య),ఫిబ్రవరి 9: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నేషనల్ శాంపిల్ సర్వే ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలకు జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈపోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గణాంకశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ కిరణ్‌కుమార్, జిల్లా ప్రాంతీయ అధికారి హనుమంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి పాల్గొన్నారు.

కలుషిత తాగు నీరు సరఫరా



తాగునీటి కుళాయి నుంచి వచ్చిన బురద నీరు

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): తాగునీటి సరఫరా విషయంలో నగర పాలకసంస్థ ఇంజనీరింగ్ విభాగం నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తుంది. ఇంజనీరింగ్ అధికారులు,ట్యాప్‌ఇన్‌స్పెక్టర్లు, ఫిట్టర్లకు తోడు కొత్తగా సచివాలయాల కార్యదర్శులు ఉండి కూడా ప్రజలకు సురక్షిత మైన తాగునీటి సరఫరా చేయడంలో చతికిలబడుతున్నారు. ఏటీ అగ్రహారంలో కొన్ని రోజుల నుంచి బురదనీరు సరఫరా అవుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడి 9/2వ లైనులో శుక్రవారం మరుగు, బురద మిశ్రమంగా నీరు రావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఇప్పటికే సంగడిగుంట పరిసర ప్రాంతాల్లో ఒక కుటుంబం కలుషిత నీటిని తాగి డయేరియా భారిన పడింది. దీని దృష్ట్యా తమ ప్రాంతంలో క్లోరినేషన్ శాతాన్ని పరీక్షించాలని స్థానికులు కార్పొరేషన్ అధికారులను కోరుతున్నారు.

శ్రీమద్భగవద్గీత ఆధ్యాత్మిక ప్రవచనం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి9: స్థానిక బృందావన గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై జరుగుల బంగారుబాబు సౌజన్యంతో శుక్రవారం శ్రీమద్భగవద్గీతలోని కర్మసన్యాసయోగంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్.మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్మయ మిషన్ బ్రహ్మచారి సువీరానందస్వామి ప్రవచనం చేశారు.

నేటి నుంచి నాటకోత్సవాలు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి9: స్థానిక బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కే.ఆర్.కె. ఈవెంట్స్ నిర్వహణలో డాక్టర్ కాసరనేని సదాశివరావు కళా సమితి ఆధ్వర్యంలో 12వ నాటకోత్సవాలు శనివారం, ఆదివారం రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాట్రగడ్డ రామకృష్ణప్రసాదు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శనివారం సిరిమువ్వ కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్ వారిచే 'హక్కు' నాటిక, 11న శ్రీ కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారిచే 'నాలోన నీవే' నాటికప్రదర్శనలు ఉంటాయని రామకృష్ణప్రసాదు తెలిపారు.

11న ఉచిత వైద్య శిబిరం

గుంటూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): బ్రాడీపేట 1/13వ లైనులోని బ్రాహ్మణ సేవా సమితి ప్రాంగణంలో ఈ నెల 11న ఉదయం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి నేతలు తెలిపారు. డాక్టర్ రూపనగుంట దయాకర్, సరళదేవి, దయాకర్‌ల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని చెప్పారు. ప్రముఖ వైద్యులు హాజరై రోగులను పరీక్షిస్తారని ఆయన తెలిపారు.



నారా భువనేశ్వరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డాక్టర్ నిమ్మల శేషయ్య

మత రాజకీయాలు తగవు : నిమ్మల

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజలలో పూర్తిగా ఆదరణ కోల్పోయిన వైఎస్ జగన్ గెలుపు కోసం మత సమావేశాలు ఏర్పాటు చేయించి విద్వేషాలు రగులుస్తున్నారని టీడీపీ బీసీ నేత డాక్టర్ నిమ్మల శేషయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. గుజ్జనగుండ్లలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో తన కుటుంబ సభ్యులతో మత సమావేశాలు ఏర్పాటు చేయించిన జగన్ ఐదేళ్ల తర్వాత ఓట్లకోసం మళ్లీ అదే పంథాని కొనసాగిస్తున్నారు. జగన్ మేనత్త విమలారెడ్డితో 'సేవకుల సదస్సు' అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. జగన్‌పై క్రైస్తవులు పూర్తి వ్యతిరేకతతో ఉండటంతో ఏమీ పాలుపోక జగన్‌రెడ్డ మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నాడని శేషయ్య ఆరోపించారు.

నారా భువనేశ్వరిని కలిసిన నిమ్మల శేషయ్య

'నిజం గెలవాలి' కార్యక్రమంలో పాల్గొనటానికి గుంటూరు జిల్లా విచ్చేసిన నారా భువనేశ్వరుని నిమ్మల శేషయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో టీడీపీ పటిష్టతకు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా భువనేశ్వరి శేషయ్యను కోరారు.

పీవీకి భారతరత్న ప్రకటించటం హర్షణీయం

● మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు

గుంటూరు, ఫిబ్రవరి9: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న'ను ప్రకటించటంపై కాంగ్రెస్ సీనియర్‌నేత, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. తనకు రాజకీయ గురువైన పీవీ నరసింహారావుకు అత్యున్నత పురస్కారం దక్కటం నిజంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. దేశంలో ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి, ఆర్థిక సంక్షోభాలు లేకుండా పరిపుష్టం చేసిన మహామేధావి పీవీ అని ఆయన కొనియాడారు.

పీవీకి భారతరత్న తెలుగువారికి గర్వకారణం

గుంటూరు (ఆంధ్రజ్యోతి): రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు, భారతదేశ ఆర్థిక సంస్కరణలకు పితామహుడైన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం ప్రతీ ఒక్క తెలుగువారికి గర్వకారణమని బీజేపీ నాయకులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇందుకుగాను భారత ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని బీజేపీ నేతలు వనమా నరేంద్ర కుమార్, వల్లూరు జయప్రకాష్ నారాయణ, వెలగలేటి గంగాధర్, పాలపాటి రవికుమార్ తదితరులు అన్నారు.

మిర్చి రైతు బ్యాగులో నగదు చోరీ

● నిందితుడు అరెస్ట్ .. రూ.2.5లక్షల స్వాధీనం

గుంటూరు, ఫిబ్రవరి 9 : గుంటూరులోని మిర్చియార్డులో మిర్చి విక్రయించి ఇంటికి వెళుతున్న మిర్చి రైతు బ్యాగులో నుంచి నగదు కొట్టేసిన కేసులో నిందితుడైన తోట వాసు కుమార్ అలియాస్ రవిని పాత గుంటూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు నిందితుడు నుంచి రూ.2.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తుషార్‌డూడీ కేసు వివరాలు వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి పరిధిలోని బొంకూరు గ్రామానికి చెందిన మిర్చి రైతు బోయ రాజు ఈనెల 6న ఉదయం 10 గంటల సమయంలో మిర్చి యార్డుల్లో 61 బస్తాల మిర్చి టిక్కీలను విక్రయించాడు. ఇందుకుగాను ఆయనకు రూ.1,65,304 నగదు వచ్చింది. వీటితో పాటు తన వద్ద అదనంగా ఉన్న మిర్చికి మరో రూ.1 లక్ష అడ్వాన్స్ తీసుకున్నాడు. మొత్తం రూ. 2,68,300 నగదును తన బ్యాగులో పెట్టుకుని ఈనెల 6న ఊరు వెళ్ళేందుకు ఆర్టీసీ బస్టాండ్‌కి వెళ్ళాడు. ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా గుర్తు తెలియని దొంగలు బ్లేడుతో బ్యాగును కత్తిరించి అందులో ఉన్న నగదు అపహరించారు. ఆ తర్వాత తన బ్యాగులో నగదు కొట్టేసిన విషయాన్ని గ్రహించిన బోయ రాజు పాత గుంటూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎస్పీ ఆదేశాల మేరకు, క్రైం అదనపు ఎస్పీ ఏ.శ్రీనివాసరావు సూచనలతో ఈస్ట్ ఇన్‌చార్జి డీఎస్పీ బాలసుందరరావు ఆధ్వర్యంలో పాతగుంటూరు సీఐ బి రమేష్ బాబు, కానిస్టేబుళ్ల బృందంగా ఏర్పడి ఆర్టీసీ బస్టాండ్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడిని విజయవాడ చిట్టీనగర్‌కు చెందిన తోట వాసుకుమార్ అలియాస్ రవిగా గుర్తించారు. ఈ మేరకు నిందితుని అరెస్ట్ చేసి అతని నుంచి రెండున్నర లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

ఎల్ఐసీలో నూతన నియామకాలు చేపట్టాలి

● ఎల్ఐసీ ఎంప్లాయిస్ యూనియన్ నేత రాజేంద్రప్రసాదు

● 16న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెకు మద్దతు



నిరసన తెలుపుతున్న ఎల్ఐసీ ఉద్యోగులు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి9: ఎల్ఐసీలో నూతన నియామకాలు, ప్రీమియంలపై జీఎస్టీ రద్దు ఇతర డిమాండ్లను కేంద్రప్రభుత్వం పరిష్కరించాలని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జే.రాజేంద్రప్రసాదు అన్నారు. దేశవ్యాప్త పిలుపు మేరకు స్థానిక అరండల్‌పేట వద్ద శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన, అలాగే ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణసమ్మెకు మద్దతు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా బడ్జెట్‌లో ఉపాధి కల్పనకు, కార్మికులకు కనీస వేతనాలు, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు లేవని విమర్శించారు. కనీసం పార్లమెంటరీ స్థాయీసంఘం బీమా ప్రీమియంపై జీఎస్టీని తగ్గించాలనిసూచించిందని, అయినప్పటికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదన్నారు. ఈనేపథ్యంలో కార్మికవర్గం, రైతులు ఈనెల 16న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు ఎల్ఐసీ మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి వీవీకే సురేష్, జీ.శివరామకృష్ణ, ఆర్‌వీఎస్ శ్రీనివాస్, వెంకట్రావు, శ్రీదేవి, శేషుకుమారి, కే.రాజేశ్వరి, రాఘవ, అరుణకుమారి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11213 99854 11225 99854 01877 99854 04047 99854 01614



కార్పొరేటర్లతో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాప్రతినిధుల ఫిర్యాదులను

అధిక ప్రాధాన్యంతో పరిష్కరించాలి

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 9 : ప్రజాప్రతినిధుల నుంచి అందే ఫిర్యాదులు, అర్జీలను అధిక ప్రాధాన్యంతో పరిష్కరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కార్పొరేషన్ అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో కార్పొరేటర్లతో వార్డుల్లో అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్లతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేటర్లు అందించిన అర్జీలు, వాటి పరిష్కారంపై నివేదిక ఇవ్వాలని ఆయా విభాగాదిపతులను ఆదేశించారు. కార్పొరేటర్ల అర్జీలు, ఫిర్యాదులు, ప్రతిపాదనలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, తదుపరి చర్యలు కూడా వారికి తెలిపేలా అధికారులను ఆదేశించామని కమిషనర్ తెలిపారు.

కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు ..

నగరపాలక సంస్థ కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ తన ఛాంబర్‌లో స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఈ గ్రీవెన్స్‌లో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తెచ్చారని, వాటిని నిర్దేశిత గడువులో పరిష్కారం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా అన్ని స్టేజిల్లో వేగంగా రికార్డయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు.

లోక్ అదాలత్ కక్షిదారులకు మంచి అవకాశం

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 9: జాతీయ లోక్‌అదాలత్ రాజీపడదగ్గ క్రిమినల్, భాగ పంపిణీ కేసులకు జాతీయ న్యాయసేవాధికా సంస్థ కల్పించిన గొప్ప అవకాశమని, మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి వైవీఎస్‌బీజీ పార్థసారధి అన్నారు. శుక్రవారం ఏపీ 'స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు 'వెట్టి చాకిరీ పనివిధానం నిర్మూలన దినోత్సవం' సందర్భంగా వివిధ రంగాల ప్రభుత్వ అధికారులు, లీగల్ అడ్వకేట్లతో న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయాధికారి ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసారు. జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి టీ.లీలావతి మాట్లాడుతూ పరిశ్రమ ఏదయినప్పటికీ ముందస్తుగా డబ్బు ముట్ట జెప్పడం ద్వారా వ్యక్తులను నియమించడం మానుకోవాలని అన్నారు. అలాగే మన దేశంలో వెట్టిచాకిరీ కార్మికుడిని రక్షించేందుకు, వారికి పూర్తిస్థాయి పునరావాసం కల్పించేందుకు ఎలాంటి న్యాయసహాయమైనా అందిస్తామని వివరించారు.





స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లను పరిశీలిస్తున్న ఎస్పీ

దొంగల ముఠా అరెస్ట్..

● రూ. 24 లక్షల విలువైన 13 ద్విచక్ర వాహనాలు, సెల్ ఫోన్లు స్వాధీనం

గుంటూరు, ఫిబ్రవరి 9 : ఖరీదైన ద్విచక్రవాహనాలు, మొబైల్ ఫోన్లు దొంగతనం చేసే ఐదుగురు సభ్యుల ముఠాను నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు. ఆ ముఠా నుంచి రూ. 24 లక్షల విలువైన 13 ద్విచక్ర వాహనాలు, అధిక సంఖ్యలో మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో గోరంట్లకు చెందిన షేక్ ఆసిఫ్, పొన్నూరు మండలం ఎరుకుపాలెంకు చెందిన జాస్తి వెంకటసాయి అలియాస్ సాయి, ప్రకాశంజిల్లా గిద్దలూరుకు చెందిన షైదుకూరి హసీబ్, పొన్నూరు మండలం డీవీసీ కాలనీకి చెందిన దేవరకొండ రాజ్ కుమార్ అలియాస్ భవాని, తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ అలీ తదితరులు ఉన్నారు.

శుక్రవారం జిల్లాపోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తుషార్ డూడీ నిందితులను మీడియా ఎదుట హాజరు వివరాలు వెల్లడించారు. ఇటీవల పెదపలకలూరు గ్రామంలోని ఓ సెల్‌ఫోన్ దుకాణంలో చోరీ జరిగింది. సీసీ కెమెరాలు ఇతర సాంకేతిక ఆధారాల సాయంతో పోలీసులు ఈ ముఠాను గుర్తించారు. వారు ఇన్నర్ రింగు రోడ్డులో తిరుగుతున్నారన్న సమాచంతో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. నిందితులు ఏడాదిగా గుంటూరు, ప్రకాశం, కృష్ణాజిల్లాల్లో ఖరీదైన ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడ్డారు. ఈ ముఠా నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు, మేడికొండూరు, పట్టాభిపురం, మంగళగిరి టౌన్, తాడేపల్లి, అమరావతి, ఇబ్రహీంపట్నం, ఒంగోలు టౌన్, సూర్యారావుపేట, గవర్నర్ పేట తదితర పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 13 ద్విచక్ర వాహనాలను అహరించారు. వీటన్నింటినీ ఆటోనగర్ సమీపంలోని ఓ రహస్య ప్రాంతంలో దాచి ఉంచారు. సెల్‌ఫోన్ దుకాణంలో చోరీ అనంతరం ఈ ముఠా పోలీసులకు చిక్కింది. నిందితుల నుంచి వాహనాలను జప్తుచేసి సీజ్ చేశారు. ఈ ముఠాను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ కస్టడీకి తీసుకొని పూర్తిగా విచారించాల్సి ఉందన్నారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన అధికారులు సిబ్బందిని ఎస్పీ తుషార్ డూడీ అభినందించి రివార్డులు అందించారు.

సీఎం క్యాంప్ ఆఫీసు ముట్టడికి అనుమతిలేదు

● ఆదేశాలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

● ఎస్పీ తుషార్ డూడీ హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 9 : ఏఐవైఎఫ్ నేతలు తలపెట్టిన 'ఈ నెల 11న ఛలో సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి' కార్యక్రమానికి అనుమతిలేదని ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఆసరాగా చేసుకుని, అసాంఘిక శక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున శాంతి, భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఆ కార్యక్రమానికి అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. మంగళగిరి సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీసు చట్టం అమలులో వుందన్నారు. ఎవరైనా పోలీస్ వారి ఆదేశాలను ధిక్కరించి కార్యక్రమంలో పాల్గొంటే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇందుకు గాను అన్ని రకాలైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన అవసరం

● డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్

గుంటూరు, ఫిబ్రవరి 9: మహిళలు తమకు జరుగుతున్న వివక్ష, హింసను ప్రశ్నించేందుకు ముందుకు రావటంతో పాటు మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్ పిలుపునిచ్చారు. దళిత బహుజన రీసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో మహిళా రక్షణ చట్టాలపై జిల్లా స్థాయి శిక్షణా శిబిరం బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకొని అన్నిరంగాల్లో నైపుణ్యాభివృద్ధిని సాధించాలని సూచించారు. డీబీఆర్‌సీ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ 'సమాజాభివృద్ధిని ఆ సమాజంలోని మహిళాభివృద్ధితో లెక్కిస్తాను' అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారని, దాని కొనసాగింపుగా మహిళలకు రాజ్యాంగం కల్పించిన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. దిశ అడ్వకేట్ ఏ విజయలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ఫోక్సోచట్టం, బాల్య వివాహాలు, పనిప్రదేశంలో జరుగుతున్న వేధింపులు, సతీ సహగమనం, వరకట్నం, లింగ నిర్ధారణ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీబీఆర్‌సీ రాష్ట్ర మహిళా కో ఆర్డినేటర్ ఎం. హేమలత, రీజనల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, రమేష్, రవితేజ, కే.నిర్మల, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గుణదలమాత వంద వసంతాల వేడుకలను జ్యోతిప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు

వైభవంగా గుణదల మాత శతాబ్ది మహోత్సవాలు ప్రారంభం

విజయవాడ (గుణదల), ఫిబ్రవరి 9: శ్రీ సభలో లూర్దుమాత ఆధ్యాత్మిక తల్లిగా భక్తులకు వరాలు అందిస్తూ విరాజిల్లుతోందని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. గుణదల లూర్దుమాత శతాబ్ది మహోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా డయోసిస్ గురువులతో కలిసి బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం నుంచి బిషప్ గ్రాసీ ఉన్నతపాఠశాల మైదనంలో ఏర్పాటు చేసిన వేదిక వరకు లూర్దుమాత స్వరూపాన్ని ఊరేగించారు. ఉదయం 7గంటలకు కళావేదికపై మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, ఎస్ఎస్‌సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, వికారల్ జనరల్ మేశపాం గాబ్రియేలు గోల్డెన్, సిల్వర్ జూబిలేరియన్ గురువులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు.

అంతులేని అప్పులు!

- రూ.11.23 లక్షల కోట్లు దాటిన రుణాలు
- కొత్తగా ఇంకో రూ.2వేల కోట్ల అప్పు

అమరావతి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): జగన్ సర్కార్ తెస్తున్న అప్పులకు అంతేలేదు. 2023 నాటికి రాష్ట్ర అప్పులు రూ.6.23 లక్షల కోట్లకు చేరాయని, వైసీపీ దాస్తున్న కార్పొరేషన్ అప్పులు వీటికి కలపాలని కాగ్ నివేదిక బయటపెట్టిన మరుసటి రోజే రాష్ట్ర ప్రభుత్వం ఇంకో రూ.2,000 కోట్ల అప్పులు తెచ్చేందుకు సమాయత్తమవుతోంది. ఫిబ్రవరి 13న ఆర్‌బీఐ నిర్వహించే సెక్యూరిటీల వేలంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ఈ అప్పు తీసుకురానుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంకు నుంచి ప్రభుత్వం తెచ్చిన మంగళవారం అప్పులు రూ.68,000 కోట్లకు చేరుకున్నాయి. ఇవికాకుండా కార్పొరేషన్ల నుంచి ప్రభుత్వం అప్పులు తెస్తోంది. వీటి వివరాలు ఇవ్వండంటూ కాగ్ ఐదేళ్ల నుంచి ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నప్పటికీ సమాధానం మాత్రం ఇవ్వడం లేదు. దీంతో కాగ్ తన నెలవారీ నివేదికల్లోనూ, ఆర్థిక సంవత్సరంపై పూర్తిస్థాయిలో ఇస్తున్న నివేదికల్లోనూ అరకొర అప్పులనే చూపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అప్పులు రూ.11.23 లక్షల కోట్లు దాటగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జగన్ సర్కార్ చేసిన అప్పులు రూ.1,05,000 కోట్లు దాటాయి.

దళిత కూలీకి ఊరట

- రూ.1,11,198 బిల్లు చెల్లించొద్దన్న అధికారులు

జీలుగుమిల్లి, ఫిబ్రవరి 9: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెంలో కూలి పని చేసుకునే పిల్లెం వెంకయ్యకు రూ.1,11,198 విద్యుత్ బిల్లు వచ్చిన ఘటనపై అధికారులు స్పందించారు. అధిక మొత్తం బిల్లు ఇచ్చిన అధికారులు, అది చెల్లించలేదని సర్వీసు కట్ చేశారు. ఈ విషయమై 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో స్పందించిన ఇన్‌చార్జి ఏడీ సుబ్బారావు.. సిబ్బందితో కలసి వెంకయ్య ఇంటికి వెళ్లి సమస్య పరిష్కరించి, కొత్త మీటరు ఏర్పాటు చేశారు. నగదు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

వలంటీర్లకు 'బ్రేక్'!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కోసం పని చేయరు. పూర్తిస్థాయి వైసీపీ కార్యకర్తలుగా మారిపోతారు. వలంటీర్లను వైసీపీ ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నా ఎవరూ అడ్డుకోలేని పరిస్థితి. విమర్శలు, ఆరోపణలు, ఫిర్యాదులను పట్టించుకునే దిక్కులేదు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో వలంటీర్ల ప్రమేయం ఉండొద్దని ఈసీ చెప్పినా పెద్దగా ఫలితం లభించలేదు. కానీ... ఎన్నికల షెడ్యూలు వచ్చాక అలా ఉండదు. ఈసీ నేరుగా రంగంలోకి దిగుతుంది. వలంటీర్లపై పూర్తిస్థాయి నిఘా ఉంటుంది. ఈ క్రమంలో వారి సేవలను రాజకీయంగా వాడుకోవడం కష్టమవుతుందని గ్రహించిన వైసీపీ... కొత్త ప్రణాళిక రచించింది. అదే... రెండు నెలలపాటు వలంటీర్లను విధుల నుంచి 'తొలగించడం'! కోర్టు కేసుల పేరు తోనో, ఇంకేదైనా నెపంతోనో వారందరికీ తాత్కాలికంగా బ్రేక్ ఇస్తారు. ఈ రెండు నెలలపాటు వారికి ప్రభుత్వం నుంచి వేతనాలు ఇవ్వరు. అంటే వారు ప్రభుత్వ సేవల్లో లేనట్లు. ఆ సమయంలో వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం పూర్తిస్థాయిలో పని చేయాలి. ఇలా... ఈసీ కళ్లు గప్పి ఏకంగా రెండున్నర లక్షల మంది వలంటీర్లను పార్టీ కార్యకర్తలుగా వాడుకోనున్నారు. ఓటర్లకు సంబంధించిన సమస్త సమాచారాన్ని వలంటీర్లు ఇప్పటికే సేకరించారు. దానిని వైసీపీ ఎన్నికల ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. నెలనెలా పెన్షన్ పంపిణీ చేస్తూ స్థానికులకు సుపరిచితులైన వలంటీర్ల పరపతిని ఇలా సొమ్ము చేసుకుంటారు.

రెండునెలలు 'సొంత జీతం'

'ఫిబ్రవరి పెన్షన్ పంపిణీ తర్వాత మీకు ఇతర విధులేవీ ఉండవు. ఈ రెండు నెలలు చాలా కీలకం. యాక్టివ్‌గా పని చేయండి. ప్రభుత్వం మిమ్మల్నే నమ్ముకుంది. మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా పక్కనపెడుతోంది" అని ఇప్పటికే ఎంఎల్‌వోలు (మండల స్థాయి అధికారులు) వలంటీర్లకు సందేశాలు పంపించారు. ఇప్పుడు... వైసీపీ ప్రజా ప్రతినిధులు రంగంలోకి దిగారు. "ఈ రెండు నెలలు మిమ్మల్ని ప్రభుత్వ విధుల నుంచి దూరం పెడతాం. దానికి బదులుగా మాకోసం పని చేయాలి. ప్రభుత్వం నుంచి మీకు అందేది నెలకు రూ.5వేలే. కానీ... ఈ రెండు నెలలు రూ.15వేల నుంచి 20 వేల వరకు మేం సొంతంగా ఇస్తాం" అని ఆశ చూపుతున్నారు. ఇలా... వలంటీర్లు వైసీపీ అభ్యర్థుల తరపున క్షేత్రస్థాయిలో పని చేయడానికి రంగం సిద్ధం చేశారు. విపక్షాల ఫిర్యాదులకు ఈసీ స్పందించి ప్రశ్నించినా... 'వాళ్లను తొలగించాం. ప్రభుత్వ విధుల్లో లేరు' అని తప్పించుకోవచ్చన్నదే వైసీపీ ఆలోచన. కొన్ని రోజులుగా వైసీపీ ఎమ్మెల్యేలు, అభ్యర్థులు వలంటీర్లపై 'ప్రత్యేక' ప్రేమ ప్రదర్శిస్తున్నారు. వారితో సమావేశాలు నిర్వహిస్తూ... 'రాబోయే ఎన్నికల్లో మీదే కీలక పాత్ర' అని చెబుతున్నారు. కుక్కర్లు, మిక్సీలు కానుకలుగా ఇచ్చి పంపిస్తున్నారు.

సొంత రాజకీయం కోసమే...

ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటర్... వారి ద్వారానే పింఛన్ల పంపిణీ! ఇదీ స్కీమ్. ప్రతి ఏటా పెన్షన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తుంటే... ఈ పెన్షన్ పంపిణీ చేసే వలంటీర్లకు రూ.2 వేల కోట్లు వేతనాలుగా అందిస్తున్నారు. అంటే... 10 శాతం కమీషన్ ఇచ్చి వలంటీర్ల సేవలు వాడుకుంటున్నట్లయింది. ఈ పని సచివాలయ ఉద్యోగులు కూడా చేయగలరు. ప్రతి సచివాలయంలో కనీసం 10 మంది సచివాలయ ఉద్యోగులు పర్మనెంట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఉండే పెన్షన్లను విభజించి ఆయా సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేసే అవకాశం ఉంది. పెన్షన్ల పంపిణీ నెలకోసారి మాత్రమే కావడం వల్ల వారికి పెద్ద భారం కూడా కాదు. మిగిలిన 'నవరత్నాల' అమలులో సచివాలయ ఉద్యోగుల పాత్ర కీలకం. కానీ... వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయడంలోనే రాజకీయ దూరాలోచన ఉంది. ఇప్పటికే ప్రతి ఆరునెలలకు, ఏడాదికోసారి ఏదో ఒక సర్వే పథకం పేరుతో మొత్తం ప్రజల సమాచారాన్ని వలంటీర్లు సేకరించారు. నిత్యం ఏదో ఒక కరపత్రం, బుక్‌లెట్ పంపిణీ చేయడం, జగన్ బొమ్మలు ఇళ్ల తలుపులపైన అంటించడం వంటి పనులకూ వారిని వాడుకుంటున్నారు. వైసీపీ అనుకున్నది అనుకున్నట్లు జరిగితే... వలంటీర్లు ఎన్నికల్లో ఆ పార్టీ కార్యకర్తలుగా పని చేయడం ఖాయం!

కురుక్షేత్ర సంగ్రామానికి సిద్ధంకండి!

- అంతిమ విజయం మనదే: భువనేశ్వరి
- నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 'నిజం గెలవాలి'
- నలుగురు కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ



వనపర్తి మల్లిఖార్జునరావు సతీమణికి ఆర్థిక సాయం అందిస్తున్న నారా భువనేశ్వరి

నందిగామ/చందర్లపాడు/జగ్గయ్యపేట రూరల్, ఫిబ్రవరి 9: 'మరో 60 రోజుల్లో జరగబోయే కురుక్షేత్ర సంగ్రామానికి సిద్ధంకండి. ఏ యుద్ధంలోనైనా అంతిమంగా ధర్మానిదే విజయం. రాబోయే కురుక్షేత్ర సంగ్రామంలోనూ మనదే విజయం' అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తెలుగుదేశం కేడర్‌లో జోష్ నింపారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో పర్యటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు తట్టుకోలేక మరణించిన నందిగామ నియోజకవర్గం కోనాయపాలెంకు చెందిన వనపర్తి మల్లికార్జునరావు, జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలుకు చెందిన అలవాల గోపయ్య, గౌరవరానికి చెందిన కుక్కల ప్రకాశరావు, బలుసుపాడుకు చెందిన గండమాల వెంకటేశ్వరరావు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.3 లక్షలు చొప్పున అందజేశారు. భువనేశ్వరికి నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో అపూర్వ స్వాగతం లభించింది.

మా ముందు హాజరవ్వండి!

- ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రావత్‌కు హైకోర్టు ఆదేశం

అమరావతి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రహదారులు భవనాలశాఖ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, రహదారుల నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో విఫలమైతే వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుకావాలని ఇచ్చిన ఉత్తర్వులు పట్టించుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. కనీసం హాజరు మినహాయింపు పిటిషన్ కూడా దాఖలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. తదుపరి విచారణ రోజు న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశిస్తూ ఫాం-1 నోటీసు జారీ చేసింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్ అండ్‌బీలో పనులు చేపట్టిన తమకు బిల్లులు చెల్లించడం లేదంటూ పలువురు కాంట్రాక్టర్లు గతేడాది హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లకు మూడు నెలల్లో బిల్లులు చెల్లించాలని అదే ఏడాది మేలో హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఉత్తర్వులు అమలుకాకపోవడంతో పలువురు కాంట్రాక్టర్లు కోర్టుధిక్కరణ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లు ఇటీవల విచారణకు రాగా.. ఈ నెల 9లోగా బిల్లులు చెల్లించడంలో విఫలమైతే కోర్టు ముందు హాజరుకావాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించింది. ఈ పిటిషన్లు శుక్రవారం మరోసారి విచారణకు రాగా, బిల్లు చెల్లించడంలో విఫలమైన విషయాన్ని పిటిషనర్ తరపు న్యాయవాదులు గుర్తుచేశారు. దీంతో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిపై న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తదుపరి విచారణ రోజు న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించారు.

దళితుడి అంత్యక్రియలను అడ్డుకున్న వైసీపీ వర్గీయులు



అంత్యక్రియలను నిర్వహించకుండా అడ్డుకుంటున్న వైసీపీ వర్గీయులు

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 9: ఓ దళితుడి అంత్యక్రియలను వైసీపీ వర్గీయులు అడ్డుకున్నారు. శ్మశానం కోసం దళితులకు ప్రభుత్వం కేటాయించిన భూమి తమదని, అక్కడ అంత్యక్రియలు నిర్వహించడానికి వీల్లేదన్నారు. దీంతో బాధితులు సుమారు ఐదు గంటలపాటు మృతదేహాన్ని ఖననం చేయలేకపోయారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లిలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అనగాల నాగన్న(68) గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం మృతదేహాన్ని శ్మశాన వాటికకు తీసుకెళ్లారు. వీరిని వైసీపీకి చెందిన శంకరనారాయణ కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. శ్మశాన వాటిక స్థలం తమదని, అక్కడ మృతదేహాన్ని పూడ్చడానికి వీల్లేదని వాగ్వాదానికి దిగారు. అంత్యక్రియలను అడ్డుకోవడంతో బాధితులు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. తహసీల్దారు, సీఐ, ఎస్ఐలు గ్రామానికి చేరుకుని, అది ప్రభుత్వ భూమి అని, అడ్డుకుంటే చర్యలు తప్పవని చెప్పడంతో శంకరనారాయణ కుటుంబ సభ్యులు వెళ్లిపోయారు. అధికారులు, పోలీసులు దగ్గరుండి అంత్యక్రియలను పూర్తి చేయించారు.

'ఆడుదాం ఆంధ్ర' ఫైనల్స్ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): యువతలోని ప్రతిభను గుర్తించేందుకు 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహిస్తోందని పర్యాటక, క్రీడా, సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' ఫైనల్ పోటీలను శుక్రవారం నగరంలోని రైల్వే స్టేడియంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ యువతలోని క్రీడా ప్రతిభను గుర్తించి సానబెట్టే ఉద్దేశంతోనే ఈ పోటీలను నిర్వహించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15,400 సచివాలయాల పరిధిలో ఆటలు ఆడించామని, ఇప్పుడు విశాఖలో ఫైనల్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 13న ముగింపు కార్యక్రమంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి పాల్గొంటారన్నారు. జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను 8.30 గంటలకే మైదానానికి తరలించారు. క్రీడాకారులతో పరిచయాలు, అతిథుల ప్రసంగాలు పూర్తయ్యేసరికి 12 గంటలు దాటింది. అప్పటివరకూ ఎండలో కూర్చున్న క్రీడాకారులు నీరసించిపోయారు.

ఈవీఎంల నిర్వహణపై నోడల్ అధికారులకు శిక్షణ


అమరావతి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై (ఈవీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్-ఈఎంఎస్ 2.0) అన్ని జిల్లాలకు చెందిన ఈవీఎంల నోడల్ అధికారులకు, సాంకేతిక సహాయకులకు అమరావతి సచివాలయంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. బిహార్, గోవా రాష్ట్రాలతో పాటు లడక్, లక్షద్వీప్, పుదుచ్చేరి, చండీగఢ్ తదితర కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నోడల్ అధికారులు, సాంకేతిక సహాయకులు ఆన్‌లైన్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో గంజాయి ముఠా అరెస్ట్

- సహకరించిన ఇద్దరు ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు కూడా

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 9: శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగ్గురు గంజాయి ముఠా సభ్యులు ఈ నెల 7న పోలీసులకు పట్టుబడ్డారు. విచారణలో వారికి ఇద్దరు ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు సహకరించినట్టు తేలడంతో వారినీ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు కేసు వివరాలను వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాకిమిడికి చెందిన ఉత్తర గౌడో, కుషా బుయాన్, రంజు గమాంగో ఈ నెల 7న 72 కిలోల గంజాయితో ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. వారి దగ్గర సూట్‌కేసులు, బ్యాగులు చూసి ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు జుదిష్టి బెహరా, వినోద్ బెహరా అనుమానంతో ఆరా తీశారు. గంజాయి ఉన్నట్టు గుర్తించి.. రూ.20 వేలు ఇస్తే వదిలేస్తామని, లేదంటే కేసులు పెడతామని బెదిరించారు. దీంతో రంజు గమాంగో వారితో బయటకువెళ్లి నగదు చెల్లించాడు. వీరి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో కొందరు ఎస్ఐ సత్యనారాయణకు సమాచారం ఇచ్చారు. నిందితుల వద్ద గంజాయి గుర్తించిన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ముగ్గురినీ అదుపులోకి తీసుకుని విచారించగా.. వారి నుంచి డబ్బులు తీసుకుని ఇద్దరు ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు సహకరించినట్టు తేలింది. దీంతో ఆ ఐదుగురినీ అరెస్టు చేశారు.









పారిశ్రామిక బంద్‌ను జయప్రదం చేయండి

● ఏఐఆర్‌టీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ



కేంద్రప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలు చేస్తున్న లారీ డ్రైవర్లు, ఓనర్లు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 9: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటారు వాహనచట్ట సవరణకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాపిత పారిశ్రామిక బంద్‌ను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నపనేని శివాజీ కోరారు. శుక్రవారం పట్టణంలోని వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల సమీపంలోని ఫ్రెండ్స్ మినీలారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద షేక్ కరీముల్లా అధ్యక్షతన మోటార్‌వాహన డ్రైవర్లు, ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన జీవోనెం.21 ద్వారా అన్నిరకాల ఫీజులు, పెనాల్టీలు పెరిగాయన్నారు. అవేకాక డీజిల్, పెట్రోలు ధరలు పెరగడం, రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో తరుచూ వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని, వాటిని నడిపే డ్రైవర్లకు సైతం నడుం, కాళ్లు ఇతర నొప్పులతో పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని చెప్పారు. ఇదే కొనసాగితే రాబోయే రోజుల్లో తమ మనుగడ కూడా సాధ్యం కాదన్నారు. పెంచిన ఫీజులు, పెనాల్టీలను తక్షణమే తగ్గించాలని కోరుతూ తలపెట్టిన నిరసన కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే నిరసనలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎం.సాంబశివరావు, వి.జగన్మోహనరెడ్డి, పి.బాజీఖాన్, కోటేశ్వరరావు, కాలేషా, సుభాని పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చాం: ఎమ్మెల్యే



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి రూరల్, ఫిబ్రవరి 9: ఖర్చుతో కూడిన వైద్యాన్ని సైతం పేదలపై భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించి వారి ఆరోగ్యానికి భరోసాగా నిలిచామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. శుక్రవారం తెనాలిలోని వైసీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద ముగ్గురు లబ్ధిదారులకు రూ.4లక్షల 30వేలు విలువైన చెక్కులను బాధితుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శివకుమార్ అందజేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్ పనులను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే

తెనాలి రూరల్, ఫిబ్రవరి 9: తెనాలి కీర్తిని భావితరాలకు తెలిపేలా నిర్మిస్తున్న ట్యాంక్ బండ్ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే శివకుమార్ ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని తెనాలి-మంగళగిరి ప్రధాన రహదారి వెంట వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న ట్యాంక్‌బండ్ పనులను ఆయన పరిశీలించారు. అధికారులకు పలుసూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ శారద సేవలు ప్రశంసనీయం



డాక్టర్ శారదను సన్మానిస్తున్న సభ్యులు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 9: కరోనా కష్టకాలంలోనే కాకుండా ప్రతినెలా వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ శారద సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ఆలపాటి రవీంద్రనాథ్ కళావతి సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ శారదతో పాటు గాయకుడు వెంపటి సత్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో పేదల కోసం విలువైన సేవలను డాక్టర్ శారద అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పావులూరి శ్రీనివాసరావు, అయినాల మల్లేశ్వరరావు, హనుమంతరావు, రమాదేవి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఉప రవాణా అధికారి షేక్ కరీమ్

బాధ్యతాయుతంగా వాహనాలను నడపాలి

● ఉప రవాణా అధికారి షేక్ కరీమ్

తెనాలి క్రైం, ఫిబ్రవరి 9: డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలను నడపాలని జిల్లా ఉప రవాణా అధికారి షేక్ కరీమ్ సూచించారు. 35వ జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా పట్టణ మార్కెట్ యార్డులో స్కూల్ బస్సు, లారీ, ఆటో, టూరిస్టు బస్సు, ఇతర వాహన డ్రైవర్లకు శుక్రవారం డ్రైవింగ్ సమయంలో పాటించవలసిన భద్రతా ప్రమాణాలు గురించి అధికారులు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రయాణికులు, లారీల యజమానులు, టూరిస్టు ప్రయాణికులు, డ్రైవర్ స్థానంలో ఉండే వ్యక్తిపై ఎంతో భరోసా కలిగి ఉంటారన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు, ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు మానసిక ఆరోగ్యంగా ఉండాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఆవేశకావేశాలకు గురి కాకూడదని ఆర్టీసీ డీఎం రాజశేఖర్ తెలిపారు. మత్తు పదార్థాలు సేవించడం, నిద్రలేమి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల సంభవించే మరణాల వల్ల కొన్ని కుటుంబాలు సర్వం కోల్పోవలసి వస్తుందని హెచ్చరించారు. తెనాలి ఆర్టీవో కె.ప్రసాద్ మాట్లాడుతూ కొందరు తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇస్తున్నారని, దీనివలన ప్రమాదాలు కొనితెచ్చుకున్నట్లు అవుతుందన్నారు. రోడ్లకు అనుగుణంగా తగిన వేగంలో వాహనాలు నడపాలన్నారు. కళాశాల విద్యార్థులు, ర్యాష్ డ్రైవింగ్, అతివేగం వలన బైక్ ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బుజ్జి, వాహన తనిఖీ అధికారులు రాఘవరావు, మధుసూదనరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 9: రామలింగేశ్వరపేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో పుష్కర బ్రహ్మోత్సవ మహాకుంభాభిషేకం ఉత్సవాలు శనివారం నుంచి మొదలవుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో 10వ తేదీన విఘ్నేశ్వర పూజ, కలశ స్థాపన, గణపతి హోమం, రుద్రహోమం జరుగుతాయి. 11న చండీహోమం, రుద్రహోమం, విశేష పూజలు నిర్వహిస్తారు. 12న మండప దేవతా హోమాలు, మహాకుంభాభిషేకం, అన్నదానం, కళ్యాణం నిర్వహిస్తామన్నారు. అర్చకులు రామకృష్ణ సోమయాజులు, లక్ష్మీనారాయణ, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

19 నుంచి జాతీయ స్థాయి తృతీయ ఆహ్వాన నాటికల పోటీలు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 9: ఈ నెల 19 నుంచి జాతీయస్థాయి తృతీయ ఆహ్వాన నాటికల పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, రంగస్థల కళాకారుల సంఘం, ప్రఖ్య చిల్డ్రన్ ఆర్ట్ థియేటర్ సంయుక్తంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తాయన్నారు. నాలుగు రోజుల పాటు నాటికల ప్రదర్శనలు ఉంటాయని వైఎస్ రాజశేఖరరెడ్డి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును గుదిబండ చినవెంకటరెడ్డికి, ఉడుముల మహేష్‌రెడ్డి, లక్కరాజు లక్ష్మణరావులకు ప్రదానం చేస్తామని తెలిపారు. సమావేశంలో సత్యనారాయణశెట్టి, గరికపాటి సుబ్బారావు, అయినాల మల్లేశ్వరరావు, ఆరాధ్యుల కన్న, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కంచర్లపాలెంలో బీజేపీ పల్లెకు పోదాం

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 9: రూరల్ మండలం కంచర్లపాలెంలో శుక్రవారం బీజేపీ నాయకులు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో అమలయ్యే పథకాలన్నీ కేంద్రం సహకారంతోనే జరుగుతున్నాయని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తోటకూర కోటేశ్వరరావు చెప్పారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మహిళలకు అందుతున్నాయన్నారు. కనుకుర్తి అనూష ఉజ్వల పథకంలో గ్యాస్ కనెక్షన్ పొందిందన్నారు. లలిత, ఇందిర, సింధు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్
● 40 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక



నరేంద్ర కుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు

చేబ్రోలు, ఫిబ్రవరి 9: టీడీపీ - జనసేన కూటమి అధికారంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని వేజండ్ల గ్రామంలో శుక్రవారం 40 వైసీపీ కుటుంబాలు నరేంద్రకుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి నరేంద్ర కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయని ఆరోపించారు. దళితులకు సంబంధించి 27 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. గ్రామాల అభివృద్ధి వైసీపీ పాలకులకు పట్టడం లేదన్నారు. పథకాల ముసుగులో సహజ వనరుల దోపిడీ, ప్రజా సంపదను యథేచ్ఛగా దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఎటు చూసినా అవినీతి అక్రమాలే రాజ్యమేలుతున్నాయని దుయ్యబట్టారు. పేదలకు అభివృద్ధిని దూరంచేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. లక్షల కోట్లు అప్పులుచేసి ప్రజాధనాన్ని లూటీ చేసారని ఆరోపించారు. రాష్ట్రం తిరిగి గాడిన పడాలన్నా ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధ్యం కావాలన్న టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పడాలని అన్నారు. టీడీపీ కూటమికి కుల మతాలకు అతీతంగా ప్రజలు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చింతాబత్తుని శివకుమారి, పి.అన్నమణి, చిట్టి మంగమ్మ, కంచికచర్ల ఆరోగ్యస్వామి, చింతాబత్తుని జర్మియా, చిన్నా, గూండాల అనీల్, సంజీవ్, వెంకయ్య, కంచర్లగుంట్ల ఏసుబాబు, మెరుగుమళ్ల రాజారావు, ప్రసాద్, నవీన్, బందిలి సుందరరావు, నవీన్, ఇసాక్, చిన్న తదితర కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి.

కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు గవిని హరిబాబు, వెంకట్రావు, రవీంద్ర తదితరులతోపాటు, మండల స్థాయి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 9: పట్టణ రూరల్ గ్రామాల్లో శనివారం విద్యుత్ లైన్లు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి పట్టణ అమరావతి ప్లాట్స్‌లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తెనాలి రూరల్ ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.



విద్యార్థులకు క్రీడా పరికరాలు అందచేస్తున్న కెనరా బ్యాంక్ అధికారులు

పాఠశాలలకు క్రీడా పరికరాల పంపిణీ

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 9: పాఠశాలల అభ్యున్నతికి కెనరా బ్యాంక్ పాటుపడుతోందని బ్యాంక్ మేనేజర్ నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్, నండూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు రూ.లక్ష విలువగలిగిన క్రీడా పరికరాలను బ్యాంక్ అధికారులు అందచేశారు. విద్యతోపాటు, క్రీడల అవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చటంతోపాటు క్రీడలో రాణించటం ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు బ్యాంక్ అధికారులను అభినందించారు. కార్యక్రమంలో మాచవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి సుమతి, నండూరు మాచవరం గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్న క్యాంటీన్లు



ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 9: పట్టణంలో పేదప్రజల కోసం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయని టీడీపీ నాయకులు అన్నారు. స్థానిక మార్కెట్ సెంటరులోని అన్న క్యాంటీన్‌లో శుక్రవారం ఎన్నారై విద్యా సంస్థల సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. శివాజీ చౌక్‌లో అన్న క్యాంటీన్‌లో ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాధవీలత దంపతుల సహకారంతో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రొత్తపల్లి రమేష్, ముళ్ళపూడి వెంకట్, మాదల కోటేశ్వరరావు, వెనిగళ్ళ శివప్రసాద్, గుమ్మడి ప్రసాద్, సోమవరపు సాంబశివరావు, గోగినేని రమేష్, అక్కిశెట్టి వెంకటేశ్వరావు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 9: నిబంధనలు పాటించటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆర్టీసీ డిపో మేనేజర్ టి.అజితకుమారి అన్నారు. పట్టణంలోని సాయి ఆదర్శ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాదచారులు, వాహనదారులకు నిబంధనలు అవగాహన కల్పించి విద్యార్థులు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

అవసరమైనప్పుడే ఓబీసీలు గుర్తొస్తారు

● రాష్ట్ర బీసీ సంఘ అధ్యక్షుడు కేసన

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 9: రాజకీయ పార్టీలకు ఓబీసీలు అవసరమైనప్పుడే గుర్తుకు వస్తారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు విమర్శించారు. శుక్రవారం తెనాలిలో విలేకరులతో మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లో 53శాతం ఉన్న బీసీలు అధికారానికి దూరంగా ఉన్నారని, అధికార, ప్రతిపక్ష పార్టీలు వాళ్ల ఓట్లను తమకు అనుకూలంగా మలుచుకుని అధికారం పొందుతున్నారని చెప్పారు. తెలంగాణలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రమే బీసీ నేతలు టీఆర్ఎస్‌కు గుర్తొచ్చారని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన రాలేదని, అధికారం కోల్పోవడంతో మళ్లీ బీసీ పాట పాడుతున్నారని విమర్శించారు.

భక్తిశ్రద్ధలతో ఉరుసు మహోత్సవం

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 9: మండల పరిధిలోని చింతలపూడిలోని గంజీషహీద్ బాబా దర్గా ఉరుసు మహోత్సవం శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఉరుసును పురస్కరించుకొని దర్గాను సర్వాగ సుందరంగా అలంకరించారు. దర్గా ధర్మకర్త దేవరపాటి మస్తాన్ రెడ్డి గృహం నుంచి గంధం ఊరేగింపు జరిగింది. గంధ మహోత్సవాని పురస్కరించుకొని పకీర్ల తాషా, మేళా వాయిద్య బృందం ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. ధర్మకర్త, మత పెద్దలు బాబా దర్గాలో చాదర్లు సమర్పించి గంధంతో అభిషేకించారు.

నేడు అత్తోట పరిధిలో విద్యుత్ నిలిపివేత: ఏఈ

కొల్లిపర, ఫిబ్రవరి 9: మండలంలోని అత్తోట పీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం శనివారం విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్ ఎకుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర సబ్‌స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో చివలూరు, సిరిపురం, అత్తోట, అత్తోటయాదవపాలెం, దంతలూరు, కుంచవరం గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు విద్యుత్ ఉండదన్నారు.

ప్రతి మహిళ అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: విజేత

కొల్లిపర, ఫిబ్రవరి 9: ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఏరియా కో-ఆర్డినేటర్ విజేత అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశకి భవనంలో వైఎస్సార్ చేయూతపై డీఆర్‌డీఏ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీఎం ప్రియదర్శిని, సీసీలు ఎమ్.శోభారాణి, ఎస్.యుగంధర్, ఎమ్. నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, రియాజ్‌ఖాన్

క్రీడాకారులకు ప్రోత్సాహం అభినందనీయం

● ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి రూరల్, ఫిబ్రవరి 9: తన తండ్రి అబ్దుల్ సత్తార్‌ఖాన్ పేరుతో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న డాక్టర్ రియాజ్‌ఖాన్ అభినందనీయులని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల గ్రౌండ్‌లో దివంగత అబ్దుల్ సత్తార్ ఖాన్ పేరుమీద నిర్వహిస్తున్న టీ-20 క్రికెట్ మ్యాచ్ ముగింపు సభకు ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమిళనాడు- ఆంధ్రప్రదేశ్ క్రికెట్ టీంల మధ్య నిర్వహించిన మ్యాచ్‌ను తిలకించి విజేతలకు ట్రోఫీలను ఎమ్మెల్యే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చెత్తను మురుగు కాల్వలో వేయవద్దు

● మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 9: పట్టణంలోని ప్రజలు చెత్తను మురుగు కాల్వలో వేయరాదని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక సూచించారు. స్థానిక ముత్తెంశెట్టిపాలెం 16వ వార్డులో శుక్రవారం రోజువారీ పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా వార్డులో పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు చెత్తను మురుగు కాల్వలో వేయరాదని పారిశుధ్య కార్మికులకు అందించాలని చెప్పారు. మున్సిపల్ శానిటరీ అధికారులకు, కార్మికులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు దివి అనిత, తోట రఘురాం, తాడిబోయిన రమేష్, కాలిదాసు విజయ సత్యం, హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్స్‌క్టర్ రామచంద్రరావు, ఆర్‌ఐ కుర్రా శ్రీను, ఏఈ చైతన్య సచివాలయం, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

బడికొస్తా సైకిళ్లకు వైసీపీ గ్రహణం: టీడీపీ

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 9: బడి కొస్తా పథకం కోసం మంజూరైన సైకిళ్లకు వైసీపీ, ఎమ్మెల్యే కిలారి గ్రహణం పట్టిందని టీడీపీ అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణ చౌదరి ఆరోపించారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ వైసీపీ నాయకుల నిర్వాకం వల్ల 700సైకిళ్లు పనికిరాకుండా ఐదేళ్లుగా తుప్పు పట్టిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని 13పాఠశాలలకు చెందిన 700 సైకిళ్లను 2019లో విద్యార్థినుకు పంపిణీ చేయటానికి మంజూరు చేశారన్నారు. విడి భాగాలను బిగించే క్రమంలో కొందరు వైసీపీ నాయకులు దురుద్దేశ పూర్వకంగా ఎన్నికల అధికారికి పిర్యాదు చేశారని ఆరోపించారు. ఆ తర్వాత ఎన్నికల కోడ్ ముగిసినప్పటికి 4ఏళ్ల 8నెలల కాలంలో ఆ సైకిళ్ల వంక కన్నెత్తి కూడా చూడలేదన్నారు. 25లక్షల విలువచేసే 700 సైకిళ్ల విడిభాగాలు తుప్పుపట్టి పాడైపోవటం వెనుక వైసీపీ నాయకుల నిర్వాకం ఉందన్నారు. దీనిని బట్టి విద్యపై ఎమ్మెల్యేకు ఉన్న శ్రద్ధ అర్థమవుతుందన్నారు. ప్రజాధనాన్ని నిర్లక్ష్య వైఖరితో దుర్వినియోగపరిచిన వైసీపీకి ఓట్లు అడిగే హక్కులేదని లక్ష్మీనారాయాణ చౌదరి అన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: ఎంపీపీ



కొల్లిపరలో విద్యార్థులకు నులిపురుగుల మందును పంపిణీ చేస్తున్న ఎంపీపీ పద్మావతి, ప్రజాప్రతినిధులు

కొల్లిపర, ఫిబ్రవరి 9: తల్లిదండ్రులు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దావులూరు, కొల్లిపర, తూములూరు తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులకు నులిపురుగు నివారణకు ఆల్‌బెండజోల్ బిళ్ళలను పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి లక్ష్మీసుధ మాట్లాడుతూ నులిపురుగు జీర్ణవ్యవస్థలో ఉండటం వలన పిల్లల ఎదుగుదల తగ్గడంతో పాటు రోగాల భారీన పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పిల్లి రాధిక, అంబటి సంధ్యాదేవి, డాక్టర్ ప్రియాంక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 9: స్థానిక శివాజీచౌక్‌లోని కాశీమాత ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు పేదలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మడి రమేష్ మాటాడుతూ ప్రతినెల రెండవ శుక్రవారం కాశీమాతకు ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు అన్నదానం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కె సీతారామయ్య, నిరంజన్, మెడికల్ సుబ్బారావు, అడపాల శ్రీనివాసరావు, శివాజీ, డాకా అంకిరెడ్డి, గోపాలరావు, వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

355 మంది కళ్లజోళ్ల పంపిణీ

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 9: మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో శుక్రవారం భజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 355మందికి కళ్లజోళ్ల పంపిణీ నిర్వహించారు. భజరంగ్ ఫౌండేషన్ అధినేత అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల నేత్ర జ్యోతిని కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 355 మంది పేదలకు కళ్లజోళ్లు అవసరం అన్ని గుర్తించి ఫౌండేషన్ ద్వారా కళ్లజోళ్లను శుక్రవారం పంపిణీ చేశారు.

చరణ్ సింగ్‌కు భారతరత్నపై హర్షం: కొసరాజు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 9: రైతుల సమస్యలపై జీవితకాలం పోరాడిన చౌదరి చరణ్ సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అత్యున్నత పురస్కారం అందించటం హర్షణీయం అని రైతు సంఘం నాయకుడు కొసరాజు వెంకట్రాయుడు శుక్రవారం అన్నారు. చౌదరి చరణ్‌సింగ్ రైతుల సంక్షేమం కోసం పాటుపడ్డాడని కొనియాడారు. అలాగే వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథం, తెలుగు వ్యక్తి పీవీ నరసింహారావుకు భారతరత్న రావటంపై హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్లు) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292



జయహో బీసీ కార్యక్రమ వివరాలను వెల్లడిస్తున్న టీడీపీ బీసీ నాయకులు

వైసీపీ హయాంలో బీసీల అభివృద్ధి శూన్యం

● టీడీపీ బీసీ నాయకులు ● నేడు పెదకాకానిలో జయహో బీసీ సభ

పెదకాకాని, ఫిబ్రవరి 9: వైసీపీ హయాంలో బీసీల అభివృద్ధి శూన్యమని టీడీపీ బీసీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక పాలన చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలందరూ ఏకతాటిపై ఉండి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలను గెలిపించాలని కోరారు. పొన్నూరు నియోజకవర్గ జయహో బీసీ బహిరంగ సభ పెదకాకానిలోని సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం దగ్గర శనివారం సాయంత్రం 5.00గంటలకు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ పొన్నూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ముద్రబోయిన సూరిబాబు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ కొనకాల నారాయణ, రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ, శాసన మండలి సభ్యుడు దువ్వారపు రామారావు తదితర నాయకులు ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బీసీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొనాలని కోరారు. సమావేశంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కాలిశెట్టి సదాశివరావు, బండారు శ్రీనివాస్, కాకాని శివాలయం మాజీ చైర్మన్ దర్శి భాస్కరరావు, కాకాని శివాలయం మాజీ చైర్మన్ కాజా అంకమ్మరావు, జిల్లా బీసీ సంఘం నాయకులు కోసూరు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ సభను విజయవంతం చేయాలి

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 9: నేడు పెదకాకానిలో జరిగే జయహో బీసీ సభను విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ టీడీపీ జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జయహో బీసీ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

టీడీపీ హయాంలోనే నాయీ బ్రాహ్మణుల సంక్షేమం

● జిల్లా అధ్యక్షుడు మున్నంగి

పెదకాకాని, ఫిబ్రవరి 9: తెలుగుదేశం పార్టీ హయాంలోని నాయీ బ్రాహ్మణ సంక్షేమానికి కృషి జరిగిందని జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మున్నంగి శివశేషయ్య తెలిపారు. పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మున్నంగి శివశేషయ్య మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణ అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటుచేసి దాని ద్వారా నిధులు విడుదల చేశాన్నారు. నాయీ బ్రాహ్మణులకు కేబినెట్ హోదా కల్పించారన్నారు. జిల్లా సాధికార కమిటీ అధ్యక్షుడు నాదెండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఆదరణ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో సెలూన్‌లో వాడే పరికరాలు అందజేశారన్నారు. జిల్లా నాయకులు ముక్కెర రాజు, జిల్లా నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ ప్రచార కార్యదర్శి కొమ్మూరి మల్లికార్జునరావు, నాయీ బ్రాహ్మణ మండలం గౌరవ అధ్యక్షుడు, కాకాని సుబ్బారావు, అద్దంకి రవిబాబు, తక్కెళ్లపాడు ఎంపీటీసీ కొమ్మూరి మహేష్, కొమ్మూరి సదాశివరావు, కాకాని వెంకటశేష్ కుమార్, జిడుగు రాజశేఖర్, తాడికొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలను విస్మరించిన వైసీపీ: బీజేపీ

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 9: గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించటంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కోలా రేణుకాదేవి ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డిముక్కల, జడవల్లి గ్రామాల్లో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డిముక్కల గ్రామంలో తాగునీటి పైపులైన్‌కు సమీపంలో మురుగుకాల్వ నిర్మించటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు పిర్యాదు చేశారు. కలుషిత నీరు తాగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నట్లు వివరించారు. సచివాలయాల్లో సమాధానం ఇచ్చేవారే కరువయ్యారని ఆరోపించారు. వీటన్నింటిపై పోరాటం చేయనున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వడ్రాణం ఉదయ్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 9: విద్యుత్ మరమ్మతుల కారణంగా పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఏ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అమరావతి ప్లాట్స్‌లోనూ, రూరల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బాపట్ల బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... నార్ల సుబ్రమణ్యవరప్రసాద్ గారి భార్య నార్ల లక్ష్మీప్రసన్న గారి ఆస్తిని తనఖా పెట్టుకొని సీలి వెంకటేశ్వర్లు గారి కుమారుడు సీలి శ్రీనివాసబాబు గారు బుణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు సీలి శ్రీనివాసబాబు గారికి బుణం మంజూరు చేయును. షెడ్యూలు : గుంటూరు డి, తెనాలి ఆర్.డి, అమృతలూరు సబ్‌డి.డి, అమృతలూరు మండలం, అమృతలూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరియుండు అమృతలూరు గ్రామ డి.నెం. 312/8లో డోర్ నెం. 5-179కు గల నిర్మాణము తొలగించిన ఖాళీ స్థలముగా ఉంచిన ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు తూర్పు : తెనాలి - చెరుకుపల్లి పోవు ఆర్ అండ్ బి రోడ్డు హద్దు 124 1/2 లింకులు, దక్షిణము : కొడాలి కృష్ణారావు గారి భూమి హద్దు 226 లింకులు, పడమర : కొడాలి రాఘవయ్య గారి భూమి హద్దు 124 1/2 లింకులు, ఉత్తరము : గ్రంధి సురేష్ వగైరాల ఆస్తి హద్దు 226 లింకులు, యీ నాలుగు హద్దుల మధ్య య. 0.26ట్లు లేక చ.గ. 1258.4లు లేక చ.మీ. 1052.02లు ఖాళీ నివేశన స్థలము మాత్రం. DOC NO: 1440/2021, S.R.O. అమృతలూరు.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం. 9030595227, 9848052914.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బాపట్ల బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... లింగిశెట్టి సుబ్బారావు గారి కుమారుడు లింగిశెట్టి రామకృష్ణ గారి ఆస్తిని తనఖా పెట్టుకొని లింగిశెట్టి సుబ్బారావు గారి కుమారుడు లింగిశెట్టి బాలాజీ గారి బుణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు లింగిశెట్టి బాలాజీ గారికి బుణం మంజూరు చేయును. షెడ్యూలు : ప్రకాశం జిల్లా, పర్చూరు మండలం & సబ్.డి. పర్చూరు గ్రామపంచాయితీ ఏరియాలోని, పర్చూరు గ్రామం నందు 6వ బ్లాకు నందు, డోర నెం. 6-103కు ప్రాంతం వందు గ్రామ సర్వే నెం. 416/5కు యు 4.00ట్లలో యు. 0.33ట్లు లేక 1597.2చ.గజాల ఖాళీ స్థలం దఖలాస్తికి హద్దులు తూర్పు : ఆర్ & బి రోడ్డు హద్దు, దక్షిణం : లింగిశెట్టి బాలాజీ గారి పెట్రోలు బంకు స్థలం హద్దు, పడమర : జబ్బరాజు సాంబశివరావు వగైరాల భూమి హద్దు, ఉత్తరం : నల్లమోతు గిరిప్రసాద్ గారి భూమి హద్దు. యీ హద్దుల మధ్యన గల 1597.2 చ.గజాలకు సరియగు 1341.64చ.మీల ఖాళీ స్థలమున్నూ. DOC NO: 2151/2011, S.R.O. పర్చూరు.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం. 9030595227, 9848052914.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వినుకొండ బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... గ్రంధిశిల వెంకటేశ్వర్లు గారి కుమారుడు గ్రంధిశిల హనుమంతరావు గారి ఆస్తిని తనఖా పెట్టుకొని బుణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు గ్రంధిశిల హనుమంతరావు గారికి బుణం మంజూరు చేయును. షెడ్యూలు : గుంటూరు డి, నర్సరావుపేట ఆర్.డి., వినుకొండ సబ్.డి, వినుకొండ మున్సిపాలిటీ, వినుకొండ గ్రామములోని [illegible] డి.నెం. 390/1ఏకు [illegible] చ.గ. 32-89లు స్థలము, అందున్న డోర్ నెం. 26-153/1కు, అసెస్‌మెంట్ నెం. 1131009299కు [illegible] హద్దులు తూర్పు : [illegible] - స్థలము కొలత అ. 37-0లు, పడమర : [illegible] - స్థలము కొలత అ. 37-0లు, ఉత్తరం : [illegible] - స్థలము కొలత అ. 8-0లు, దక్షిణం : మున్సిపల్ వారి సిమెంటు రోడ్డు - స్థలము కొలత అ. 8-0లు, ఈ హద్దుల మధ్య గల చ.గ. 32-89లు లేక 27-499 చ.మీలు స్థలము, [illegible] DOC NO: 1104/2021, S.R.O. వినుకొండ.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం. 9030595227, 9848052914.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మాచర్ల బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... గంగనబోయిన శ్రీను గారి భార్య గంగనబోయిన లింగమ్మ గారి ఆస్తిని తనఖా పెట్టుకొని బుణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు గంగనబోయిన శ్రీను గారికి బుణం మంజూరు చేయును. షెడ్యూలు : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లాలో చేరిన మాచర్ల స.రి. యిలాఖా, మాచర్ల మున్సిపాలిటీ ఏరియాలోని మాచర్ల 12వ బ్లాకులో మాచర్ల గ్రామ డి.నెం. 677/4 నెంబరులో 12-2-277/2కు కలిగి అసెస్‌మెంట్ నెం. 1022009722కు కలిగి, కరెంటు సర్వీసు కలిగిన నీవు దఖలు పరిచి స్వాధీనపరచిన లోగిలికి హద్దులు తూర్పు : తిరుమలకొండ కృష్ణ మరియు బత్తుల అమరలింగం స్థలం, దక్షిణం : మంచిరిటి కాశీ పోరంబోకు, పడమర : కటం వెంకటేశ్వర్లు స్థలం, ఉత్తరం : కటం వెంకటేశ్వర్లు స్థలం, ఈ హద్దులలో తూర్పు, పడమర అ॥ 15.06అం॥లు, ఉత్తర, దక్షిణం 43 అ॥లు. చతురం 74.9 చ.గ॥ల యిందులో 280 చ.అ.లలో గల ఆర్.సి.సి. కప్పు గలిగిన లోగిలి. DOC NO: 5177/2010, S.R.O. మాచర్ల.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం. 9030595227, 9848052914.